


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 24 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 2 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 25న మద్యం దుకాణాలు బంద్..



• 2లో

# 100 రోజుల పాలనకు ఓటు

**-లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ ప్రచారాస్త్రమిదే**
**-తుక్కుగూడ నుంచే ఎన్నికల శంఖారావం**
**-ఏప్రిల్ తొలి వారంలో భారీ బహిరంగ సభ**
**-రాహుల్, మల్లికార్జున ఖర్గే హాజరయ్యే అవకాశం**
**-తెలుగులో మేనిఫెస్టో విడుదల చేయనున్న నేతలు**
**-పథకాలు, పాలన చూసి ఓటేయాలని ఓటర్లను కోరనున్న హస్తం పార్టీ**
**-లోక్‌సభ, అసెంబ్లీ, బూత్‌స్థాయిలో కమిటీలు**

**హైదరాబాద్, మార్చి 23 (అక్షరం న్యూస్):**
లోక్‌సభ ఎన్నికల శంఖారావానికి సన్నద్ధమవుతున్న తెలంగాణ కాంగ్రెస్.. వంద రోజుల పాలనను అస్త్రంగా ఉపయోగించుకోనుంది. ఇదే అంశంతో రాష్ట్రంలో ప్రజలను ఓటు అడగాలని పార్టీ నిర్ణయించింది. వంద రోజుల్లో అమలు చేసిన పథకాలు, హామీలను ప్రజలకు వివరించి, తమకు ఓటేయాలని కోరనుంది. రాష్ట్రంలో ప్రజాస్వామిక పాలన వచ్చిందని చెబుతున్న కాంగ్రెస్.. దీన్ని ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళ్లనుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. గత పదేళ్ల కాలంలో సాధారణ ప్రజలకు దరిదాపుల్లోనూ లేని ప్రగతిభవన్‌ను 'మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్'గా మార్చి.. ప్రజల సమస్యలను నేరుగా వినడంతో పాటు ప్రజాపాలనను పునరుద్ధరించామని ప్రజలకు వివరించనుంది. హామీలను అమలు చేస్తున్నామని ప్రజలకు వివరించడానికి వీలుగా కమిటీలు కూడా వేయనుంది. లోక్‌సభ, అసెంబ్లీ, బూత్‌స్థాయిల్లో కమిటీలు వేసి.. ప్రతీ ఇంటికీ, ప్రతీ ఓటరుకు వంద రోజుల పాలనను వివరించి, ఓటు అడగాలని నిర్ణయించింది. ఇక బూత్‌స్థాయిలో ప్రభావవంతంగా పనిచేసి, కాంగ్రెసకు అత్యధికంగా ఓట్లు రాబట్టినవారికి 'ఇందిరమ్మ' కమిటీల్లో చోటు కల్పించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి కూడా ప్రకటించారు. అంతేకాకుండా నామినేటేడ్ పదవుల్లో వారికి అవకాశం ఇస్తామని సంకేతాలిచ్చారు. ఇక పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన పలు సర్వేల ఫలితాలు కూడా కాంగ్రెసకు అనుకూలతలు ఉన్నట్లు స్పష్టం చేశాయి. ఏ సర్వేలు చూసినా.. రాష్ట్రంలో కాంగ్రెసకు 10-14

మిగతా 2లో..





# కన్నీటి మాస్కో

**150కి పెరిగిన మృతుల సంఖ్య**
**దాడులు తమ పనేనని ఐఎస్ ప్రకటన**
**క్రైస్తవుల సమావేశమే లక్ష్యం**
**సిరియాలో రష్యా జోక్యంపై ప్రతీకారంగానే?**
**ఉక్రెయిన్ హస్తం ఉంది: పుతిన్**
**దాడిని ఖండించిన ప్రధాని మోదీ**





మాస్కో, మార్చి 23: రష్యా రాజధాని మాస్కోలో శుక్రవారం రాత్రి జరిగిన ఉగ్రదాడిలో మృతుల సంఖ్య 150కి పెరిగింది. ఈ మారణహోమం తమ పనేనని ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ అఫ్ఘానిస్థాన్ శాఖ ప్రకటించింది. అయితే, ఉగ్రవాదులకు ఉక్రెయిన్‌తో సంబంధాలున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. దీనిని ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించింది. తమతో యుద్ధాన్ని మరింతకాలంపాటు పొడిగించటానికే పుతిన్ ఈ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించింది. ఉగ్రదాడి నేపథ్యంలో పుతిన్ శనివారం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ.. దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న నలుగురు పారిపోయి, ఉక్రెయిన్ సరిహద్దు దాటటానికి ప్రయత్నిస్తూ పట్టుబడ్డారని తెలిపారు. వారితోపాటు మొత్తం 11 మందిని భద్రతా దళాలు అరెస్టు చేశాయన్నారు. దాడిని పాశవిక ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఆదివారం దేశవ్యాప్త సంతాపదినంగా ప్రకటించారు. ఉగ్రదాడికి సంబంధించి మరిన్ని

మిగతా 2లో..

# ఇది రాజకీయ కేసు

**- న్యాయపోరాటం చేస్తా - ఎమ్మెల్సీ కవిత**



**న్యూఢిల్లీ, మార్చి 23 (అక్షరం న్యూస్):**
ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈడీ విచారణపై ఎమ్మెల్సీ కవిత అసహనం వ్యక్తంచేశారు. ఏడాది నుంచి అడిగిన వివరాలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని చెప్పారు. ఇది రాజకీయ కేసు అని, తప్పుడు కేసని, ఉద్దేశ పూర్వకంగా పెట్టిన కేసన్నారు. తన అరెస్టు పూర్తిగా చట్ట విరుద్ధమని తెలిపారు. కోర్టులో న్యాయపోరాటం

మిగతా 2లో..

## నల్గొండ, భువనగిరి స్థానాలకు
# అభ్యర్థుల ఖరారు



**హైదరాబాద్, మార్చి 23 (అక్షరం న్యూస్):**
భారత రాష్ట్ర సమితి మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరును ప్రకటించింది. ఇక భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా నుంచి క్యామ మల్లేశ్ పేర్లను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫైనల్ చేశారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ పేరును కేసీఆర్ ప్రకటించారు. శాసన సభ్యులు ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయం సేకరించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అందరి ఏకాభిప్రాయం మేరకు ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దింపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు.రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా హైదరాబాద్ పార్లమెంట్‌కు అభ్యర్థిని ప్రకటించాలి ఉంది. నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్

మిగతా 2లో..

# రాష్ట్రపతిపై సుప్రీంకోర్టులో కేరళ దావా

**4 బిల్లులపై సంతకాలు చేయడం లేదు..**
**కారణాలూ చెప్పడం లేదని ఆరోపణ**
**ఆమోదించొద్దని కేంద్రం సలహా ఇచ్చినట్లు ఆక్షేపణ**
**రిట్ పిటిషన్‌లో ప్రతివాదిగా మాత్రం రాష్ట్రపతి కార్యదర్శి పేరు**
**గవర్నర్ పైనా వ్యాజ్యం.. బిల్లులపై తాత్సారం చేస్తున్నారని విమర్శ**
**కోర్టు ఆర్డర్ల నుంచి తప్పించుకునేందుకే రాష్ట్రపతి పరిశీలనకు పంపారని వ్యాఖ్య**



• 2లో

# ఒకటో తేదీ నుంచి కొత్త కానిస్టేబుల్స్‌కు ట్రైనింగ్

**హైదరాబాద్, మార్చి 23 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి రెండో దశ శిక్షణ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుందని టీఎస్ఎస్‌పీ ప్రకటించింది. మొదటి దశలో ఫిబ్రవరి 21 నుంచి శిక్షణ ప్రారంభం కాగా.. తగిన సౌకర్యాలు లేకపోవడంతో మిగతా వారికి శిక్షణను తాత్కాలికంగా వాయిదా వేశారు. ప్రస్తుతం సౌకర్యాలు కల్పించామని, 4250 మంది కానిస్టేబుళ్లకు ఏప్రిల్ 1 నుంచి శిక్షణ ప్రారంభిస్తామని టీఎస్ఎస్పీ వెల్లడించింది.




# మైనర్ బాలికపై లైంగిక దాడి..

• 2లో

**ఇన్స్ స్పెక్టర్ బండారి సస్పెండ్**

# అవినీతిని అరికట్టాలన్నదే లక్ష్యం

**'ఎక్స్'లో ఏసీబీ డీజీ సీవీ ఆనంద్**



• 2లో

# కన్నీటి మాస్కో

వివరాలు శనివారం వెల్లడయ్యాయి. వాటి ప్రకారం.. మాస్కో శివార్లలోని క్రాస్‌నొగోర్స్క్ ప్రాంతంలో ఉన్న క్రాకస్ సిటీ హాల్‌లో సోవియట్ యూనియన్ కాలం నాటి 'పిక్‌నిక్ రాక్‌బాండ్' సంగీత కార్యక్రమాన్ని తిలకించటానికి శుక్రవారం వందలాది మంది తరలివచ్చారు. ఆ హాల్‌లో 6,200 మంది కూర్చోగల సామర్థ్యం ఉంది. కొద్దిసేపట్లో మ్యూజిక్ షో ప్రారంభమవుతుందనగా.. రాత్రి 7.40 గంటలకు సైనిక దుస్తులు ధరించిన నలుగురు ఉగ్రవాదులు ఏకే 47 తుపాకులతో ఓ మినీవ్యాన్‌లో వచ్చారు. వచ్చీరాగానే హాల్‌లోకి ప్రవేశించి అమాయక జనంపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. బాంబులు వేసి విధ్వంసం సృష్టించారు. హాలును తగలబెట్టటానికి మంటలను పుట్టించే ద్రావకాన్ని కుర్చీలపై, కర్టెయిన్లపై వెదజల్లారు. మంటలు క్షణాల్లో ఎగిసిపడ్డాయి. జనం కకావికలమై.. ప్రాణాలు రక్షించుకోవటానికి పరుగులు తీశారు. పారిపోతున్న జనంపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. హాలుపై అంతస్తులో కూర్చున్న వారు ఈ దృశ్యాలను తమ సెల్‌ఫోన్లలో రికార్డు చేశారు. ఆ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాదుల కాల్పులతోపాటు, హాలులో పొగ దట్టంగా అలుముకోవటంతో ఊపిరాడక కూడా చాలామంది మరణించి ఉంటారని పేర్కొన్నారు. కాగా, దాడి నేపథ్యంలో మాస్కో నగరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. క్షతగాత్రులకు రక్తదానం చేయటానికి మాస్కో వాసులు ఆసుపత్రుల ముందు బారులు తీరి మానవత్వం చాటుకున్నారు. 145 మంది గాయాలు పాలుకాగా వారిలో ఐదుగురు పిల్లలతో సహా 115 మంది చికిత్స పొందుతున్నారని ప్రభుత్వ ఆరోగ్యశాఖ అధికారులు ఓ జాబితాను వెలువరించారు.

ఇది మా పనే: ఇస్లామిక్ స్టేట్

రష్యాలో జరిగిన దాడి తమ పనేనని ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) ఉగ్రసంస్థ అఫ్ఘానిస్థాన్ శాఖ ప్రకటించింది. మాస్కో సమీపంలో భారీ సంఖ్యలో సమావేశమైన క్రైస్తవులపై దాడి జరిపి పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించామని, తమ ఫైటర్లు తిరిగి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారని తమ సోషల్ మీడియా ఖాతాల్లో వెల్లడించింది. దాడి ఇస్లామిక్ స్టేట్ పనేనన్న సంగతిని అమెరికా కూడా ధ్రువీకరించింది. మాస్కోపై దాడికి ఐఎస్ కుట్ర పన్నుతోందని తమకు లభించిన సమాచారాన్ని రష్యాకు ఈ నెలలోనే అందజేశామని అమెరికా అధికారులు వెల్లడించారు. దీనిపై అప్పట్లో వార్తలు రాగా.. ఇదంతా రష్యన్లను భయపెట్టటానికి అమెరికా చేస్తున్న ప్రచారంలో భాగమని పుతిన్ కొట్టివేశారు. కాగా, సిరియాలో 2012లో చెలరేగిన అంతర్యుద్ధంలో ఆ దేశ ప్రతిపక్షం, ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థ.. దేశాధ్యక్షుడు బషార్ అల్ అస్సాద్‌పై సాయుధ పోరు జరిపాయి. ఈ అంతర్యుద్ధంలో రష్యా అధ్యక్షుడు పుతిన్.. అస్సాద్‌కు మద్దతుగా 2015లో తమ సైన్యాన్ని పంపించారు. దీంతో తిరుగుబాటు విఫలమైంది. ఈ నేపథ్యంలోనే, పుతిన్‌పై ఇస్లామిక్ స్టేట్ ప్రతీకారం తీర్చుకోవటానికి తాజా దాడి జరిపినట్లుగా భావిస్తున్నారు.

తీవ్రంగా ఖండించిన ప్రపంచదేశాలు

రష్యాపై ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా ఖండించారు. ఈ విషాద సమయంలో రష్యాకు బాసటగా ఉం టామన్నారు. అత్యంత హీనమైన పిరికి చర్యగా రష్యాపై ఉగ్రదాడిని ఐక్యరాజ్యసమితి అభివర్ణించింది. పలు దేశాలు దాడిని తీవ్రంగా ఖండించి, రష్యన్లకు సానుభూతి ప్రకటించాయి.

యుద్ధోన్మాదాన్ని పెంచటానికే మాపై ఆరోపణలు

ఉగ్రదాడిలో ఉక్రెయిన్ కోణం ఉందంటూ పుతిన్‌తోపాటు రష్యా అధికారులు చేస్తున్న ప్రకటనలను ఉక్రెయిన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. యుద్ధాన్ని మరింతకాలంపాటు పొడిగించటానికి, రష్యన్లలో ఉక్రెయిన్ వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్టటానికి, అంతర్జాతీయంగా ఉక్రెయిన్‌ను దోషిగా నిలబెట్టటానికి రష్యా ఈ ఆరోపణలు చేస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సలహాదారు పేర్కొన్నారు. కాగా, పాతికేళ్లుగా అధికారంలో ఉన్న పుతిన్ ఇటీవల రష్యా అధ్యక్షుడిగా ఐదోసారి ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల నిష్పాక్షికతపై తీవ్ర సందేహాలున్నాయి.

## మైనర్ బాలికపై లైంగిక దాడి..



మైనర్ బాలిక పై లైంగిక దాడికి యత్నించి ఫోక్సో కేసులో అరెస్టయిన భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ బండారి సంపత్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఎ. వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీచేసారు. భూపాలపల్లి జిల్లాలో సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న బండారి సంపత్ కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేయూసి పోలీస్ స్టేషన్ ఎస్. ఐ గా విధులు నిర్వహించే సమయంలో ఒక మహిళతో ఏర్పడింది. సదరు మహిళ కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఓ కాలనీలో నివాసం వుంటోంది. ఇన్స్ స్పెక్టర్ సంపత్ పరిచయంతో మహిళ కాపురంలో గొడవలు రావడంతో భర్తతో దూరమైన మహిళ తో ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ సహజీవనం చేయసాగాడు. దీనితో సదరు మహిళా భర్త గతంలో వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేయగా సంపత్ కుమార్ సిపి రంగనాథ్ వీఆర్ అటాచ్ చేసారు.
కొద్ది రోజుల తర్వాత సంపత్ కుమార్ కు ఇన్స్ స్పెక్టర్ గా పదోన్నతి పై భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ నియమించబడ్డాడు. ఇదే క్రమంలో ఇన్స్ స్పెక్టర్ సంపత్ సదరు మహిళ వద్దకు వస్తూ పోతున్న క్రమంలో సంపత్ దృష్టి మహిళ కుమార్తె పై పడింది. ఇటీవల కాలం ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ అ బాలికపై అత్యాచారానికి యత్నించాడు.
ఈ సంఘటనతో సదరు మహిళ కేయుసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ అనంతరం ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ పోలీసులు ఫోక్సో కేసు క్రింద అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. భద్రత కల్పించాల్సిన పోలీస్ అధికారి బాలిక పై అత్యాచారానికి యత్నించినందుకు ఇన్స్ స్పెక్టర్ సంపత్ పై శాఖపరమైన తీసుకునే చర్యల్లో భాగంగా భూపాల్ పల్లి సైబర్ క్రైమ్ ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ ను సస్పెండ్ చేస్తూన్నట్లుగా మల్టీ జోన్ 1 ఐజీ ఎ. వి. రంగనాథ్ వెల్లడించారు.

## నల్గొండ, భువనగిరి స్థానాలకు అభ్యర్థులు ఖరారు

నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య బరిలో ఉన్నారు.

# 100 రోజుల పాలనకు ఓటు

ఎంపీ స్థానాలు వస్తాయని చెబుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కూడా 14 స్థానాలకు తగ్గకుండా దక్కించుకుంటామని ధీమాతో ఉన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కూడా బలహీనపడటంతో ఆశించిన స్థాయిలోనే పార్లమెంట్ స్థానాలపై కాంగ్రెస్ ఆశలు పెట్టుకుంది. ఇక ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేసుకునే పరిమితి పెంచడం, 200 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు త్వరలోనే ప్రతీ నియోజకవర్గానికి 3,500 దాకా ఇళ్లను పేద వర్గాలకు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని నిర్ణయించడం, ధరణి కారణంగా ఉత్పన్నమైన భూ సమస్యలను క్రమంగా పరిష్కరించడం, గ్రూప్-1 పోస్టులను పెంచడం, మెగా డీఎస్సీని ప్రకటించడం, 30 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన వంటి అంశాలు తమకు అనుకూలతను పెంచుతాయని కాంగ్రెస్ నమ్మకంతో ఉంది.

కాంగ్రెస్ సెంటిమెంట్‌గా 'తుక్కుగూడ'
తెలంగాణ కాంగ్రెసకు తుక్కుగూడ ఎన్నికల సెంటిమెంట్‌గా మారిపోయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్నీ ఇక్కడి నుంచే ఉధృతం చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్ మొదటి వారంలో తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహణకు ప్లాన్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. దానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీలను ఆహ్వానించింది. పాంచ్ న్యాయ్ (ఐదు గ్యారెంటీలు) పేరిట పార్టీ మేనిఫెస్టోను తెలుగులో ఈ సభలో విడుదల చేయనున్నారు. తుక్కుగూడ సభకు హాజరయ్యేందుకు రాహుల్‌గాంధీ, ఖర్గేలు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారని, వారు ఇచ్చే తేదీలను బట్టి సభకు ఏర్పాట్లు జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి. రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాల్సి ఉన్న నేపథ్యంలో ఆయన సమయాన్ని బట్టి ఏప్రిల్ రెండో వారంలో సభ నిర్వహించే అవకాశమూ ఉందని వెల్లడించాయి. కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. తుక్కుగూడ సభ నుంచే ఉధృతం చేసిన సంగతి తెలిసిందే. సీడబ్ల్యూసీ సమావేశాల ముగింపుగా సెప్టెంబరు 17ను సందర్భంగా చేసుకుని తుక్కుగూడలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ఖర్గే తదితరులు అసెంబ్లీ ఎన్నికల శంఖారవాన్ని మోగించిన సంగతి తెలిసిందే. ఆ సభలో అగ్రనేతలు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, సభ విజయవంతం తదితర అంశాలు.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడానికి బాట వేశాయి. దీన్ని సెంటిమెంటుగా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల శంఖారవాన్నీ తుక్కుగూడ సభ వేదికగానే మోగించాలని ప్లాన్ చేశారు.

# ఇది రాజకీయ కేసు

చేస్తామన్నారు. కస్టడీ ముగియడంతో ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా శనివారం మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. బెయిల్ పిటిషన్ దాఖలు చేశాం..ఇప్పటికే బెయిల్ పిటిషన్ దాఖలు చేశామని కవిత తరఫు నాయ్యవాది కోర్టుకు తెలిపారు. కస్టడీ పూర్తయిన రోజే బెయిల్ పిటిషన్‌పై విచారణ జరపాలని కోరారు. బెయిల్ పిటిషన్‌పై ఈడీకి నోటీసులు ఇవ్వాలన్నారు. కవిత పిల్లలు మైనర్లని, వారిని కలిసేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. కేసులో ఉన్న మరికొన్ని అంశాలపై విచారణ జరపాలని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. నలుగురి స్టేట్‌మెంట్లతో పాటు కిక్ బ్యాగ్స్ గురించి కవితను అడిగామని చెప్పారు. లిక్కర్ స్కామ్‌లో కోట్ల రూపాయలు చేతులు మారయన్నారు. డాక్టర్ల సూచనతో కవితకు మందులు, డైట్ ఇస్తున్నామని తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న జడ్జి తీర్పును రిజర్వులో ఉంచారు.

# రాష్ట్రపతిపై సుప్రీంకోర్టులో కేరళ దావా

కోచి, మార్చి 23:
కేరళ ప్రభుత్వం శనివారం అసాధారణ చర్యకు పాల్పడింది. కేరళ అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లులపై సంతకాలు చేయకుండా జాప్యం చేస్తున్నారని, ఇందుకు కారణాలు కూడా చెప్పడం లేదని పేర్కొంటూ ఏకంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సుప్రీంకోర్టులో దావా వేసింది. రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌పైనా దావా వేసింది. అసెంబ్లీ తీర్మానించిన ఈ బిల్లులను దీర్ఘకాలం, అనిశ్చితి కాలం పాటు తన వద్ద పెండింగ్‌లో పెట్టుకొని, చివరకు రాష్ట్రపతి పరిశీలనకు పంపించడాన్ని కూడా ప్రశ్నించింది. సుప్రీంకోర్టు ప్రశ్నిస్తుందన్న కారణంతోనే ముందు జాగ్రత్తగా వాటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపినట్టు అభిప్రాయపడింది. విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ బిల్లు-2022, విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ బిల్లు (నెంబరు-2)-2022, విశ్వవిద్యాలయాల చట్టాల సవరణ బిల్లు (నెంబరు-3)-2022, కేరళ సహకార సంఘాల సవరణ బిల్లు-2022లకు రాష్ట్రపతి ఆమోదం తెలిపి సంతకం పెట్టకపోవడాన్ని ఆ పిటిషన్‌లో ప్రశ్నించింది. ఎలాంటి కారణాలు చెప్పకుండానే ఆమోదం తెలపకపోవడాన్ని రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా ప్రకటించాలని కోరింది. ఈ నాలుగు బిల్లులతో పాటు మరో మూడు బిల్లులు...మొత్తం ఏడింటిని గవర్నర్ ఆరిఫ్ ఖాన్ రాష్ట్రపతి పరిశీలనకు పంపించడాన్ని కూడా తప్పుపట్టింది. గవర్నర్ చర్యను చట్టవ్యతిరేకమైనదిగా ప్రకటించాలని కోరింది. ఈ ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం ద్వారా రాజ్యాంగ నైతికతను ఉల్లంఘించినట్టయిందని, అందువల్ల ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కేరళ ప్రభుత్వం తన రిట్ పిటిషన్‌లో విజ్ఞప్తి చేసింది. అయితే, ప్రతివాదిగా మాత్రం రాష్ట్రపతి కార్యదర్శిని పేర్కొంది. ఆరిఫ్‌ఖాన్‌పై పిటిషన్‌లో గవర్నర్‌ను, గవర్నర్ కార్యాలయ అదనపు ప్రధాన కార్యదర్శిని ప్రతివాదులుగా పేర్కొనడం గమనార్హం. కేరళ అసెంబ్లీ 11 నుంచి 24 నెలల క్రితం ఆమోదించిన ఈ బిల్లులపై సంతకాలు చేయకుండా ఆపాలంటూ కేంద్రం రాష్ట్రపతికి సలహా ఇవ్వడాన్ని కూడా ప్రశ్నించింది. ఈ బిల్లులన్నీ రాష్ట్ర పరిధిలోకి వచ్చే అంశాలని తెలిపింది. వీటికి అనుమతి నిరాకరించడం అంటే సమాఖ్య వ్యవస్థకు నష్టం కలిగించడం, ఆటంకపరచడం కిందకే వస్తుందని వివరించింది.

# అవినీతిని అరికట్టాలన్నదే లక్ష్యం

**హైదరాబాద్, మార్చి 23 (అక్షరం న్యూస్):**
ఏ స్థాయి ప్రభుత్వ ఉద్యోగి అయినా.. అవినీతికి పాల్పడకుండా, నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ సామాన్య పౌరులకు భద్రత, భరోసా కల్పించాలని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ ఆకాక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకోకుండా పనిచేసే రోజులు రావాలని శనివారం 'ఎక్స్' వేదికగా కోరారు. అభాగ్యులను అనవసరంగా వేధిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను.. మరో ప్రభుత్వ ఉద్యోగే అరెస్టు చేసి జైలుకు పంపడం కూడా అత్యంత బాధాకరమైన విధి నిర్వహణేనని ఆయన చెప్పారు.

## 25న మద్యం దుకాణాలు బంద్..

హెూలీ సందర్భంగా మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయాలని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు. హెూలీ సందర్భంగా ఈ నెల 25వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 26వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లు మూసివేయాలని ఆదేశించారు. బార్లు, స్టార్ హెూటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బులకు మినహాయింపు ఉన్నట్లు పేర్కొన్నారు.వాలీ సందర్భంగా ఎలాంటి న్యూసెన్స్ చేయవద్దని, బైక్‌లపై తిరుగుతూ అరుస్తూ, రంగులు పూయవద్దని, రోడ్లపై హెూలీ వేడుకలు చేసుకోవద్దని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి హెచ్చరించారు.

## నీళ్లు లేవు ఓటు అడగొద్దు

**నీటి దందా ఆపాలంటూ రోడ్డెక్కిన కాలనీవాసులు**
**వెంకటేశ్వర కాలనీలోని పార్కు, కమ్యూనిటీ స్థలాలను కాపాడాలి.**
**రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపిన కాలనీ వాసులు.**




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 23/ అక్షరం న్యూస్ : నీటి దందాను ఆపాలని, ప్రజలకు ఉపయోగపడాల్సిన పార్కు, కమ్యూనిటీహాల్‌లను కాపాడాలని కోరుతూ మణికొండ మున్సిపాలిటీ వెంకటేశ్వర కాలనీ వాసులు రోడెక్కారు. శనివారం ఉదయం రోడ్డుపై బైటాయించి ప్లకార్డులు ప్రదరిస్తు, ర్యాలీ చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ప్రభుత్వ భూములన్ని అన్యాక్రాంతం అవుతున్నాయని మణికొండ మున్సిపల్ వెంకటేశ్వర కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్కు స్థలాలు, కమ్యూనిటీహాల్ స్థలాలను కబ్జాలు చేస్తూ అక్రమంగా నిర్మాణాలు ఏర్పాటు చేస్తున్నారని వెల్లడిస్తున్నారు. వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న అక్రమ కబ్జాలు, నీటి ఎద్దడిని నివారించాలని కోరుతు కాలనీ వాసులంతా శనివారం రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంతోనే ప్రజలకు ఇన్ని కష్టాలు ఎదరవుతున్నాయని తెలుపుతున్నారు. ఈ స్థలాలను అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు వెలుస్తుండడంతో నీటి ఎద్దడి తీవ్రంగా ఎదురవుతుందన్నారు. ఈ జోరుగా మంచినీటి దందా, కోనాగుతుండని కాలనీల్లోని బోర్లు అన్ని ఎండిపోతున్నాయని వాపోతున్నారు. నీటి దందాలు మాత్రం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతున్నాయి. మిగిలి ఉన్న నీటిని కూడా తోడేస్తున్న నీటి మాఫీయాను అడ్డుకట్ట వేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని వెల్లడిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం కౌన్సిలర్ పద్మారావు, వెంకటేశ్వర్ కాలనీ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నాం



# కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలను..ఆ ప్రాంతాల్లో కట్టాలని చెప్పిందెవరు?

**బ్యారేజీలు నీటి మళ్లింపు కోసమా? నిల్వ కోసమా?..**
**డీపీఆర్‌లపై సీడబ్ల్యూసీ అభ్యంతరాలను పరిష్కరించారా?**
**సీడీవో, క్వాలిటీ కంట్రోల్ సలహాలను పాటించారా?**
**బ్యారేజీలకు ప్రమాదాలు పొంచి ఉంటే ఏం చేయాలి?**
**రాష్ట్ర నీటి పారుదల శాఖకు నిపుణుల కమిటీ ప్రశ్నలు**
**ఈ నెల 26 కల్లా ప్రశ్నలకు వివరణ ఇవ్వాలని ఆదేశం**

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఆయా ప్రాంతాల్లో కట్టాలని చెప్పిందెవరని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ.. రాష్ట్ర నీటిపారుదల శాఖను ప్రశ్నించింది. 2019 వానాకాలం తర్వాత ప్రమాద సంకేతాలిచ్చినా.. నివారణ చర్యలు తీసుకోకపోవడంతోనే కాలక్రమేణా తీవ్రత పెరిగి మూడు బ్యారేజీలకు నష్టం పెరిగిందా? బ్యారేజీలను ప్రారంభించిన కొద్దిరోజులకే వాటి దిగువన రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫ్లింత్ శ్లాబు, సీసీ బ్లాకులు, టోయ్‌వాల్, లాంచింగ్ అప్రాన్ వంటివి ఎందుకు కొట్టుకుపోయాయి? వాటికి నష్టం ఎందుకు జరిగింది? అని కమిటీ ప్రశ్నించింది. ఈ నెల 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్‌లో పర్యటించి రాష్ట్ర నీటిపారుదల శాఖలోని అన్ని విభాగాలతో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహించిన చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ.. తిరిగి వెళ్లేటప్పుడు ఈ ప్రశ్నావళిని అందించింది. వీటికి సమాధానాలను వెంటనే సీల్డ్‌కవర్‌లో అందజేయాలని కోరింది. అయితే మంగళవారం కల్లా అందజేస్తామని నీటిపారుదల శాఖ అధికారులు నివేదించగా.. సమ్మతి తెలిపింది. కాగా, బ్యారేజీలకు ప్రమాదాలు పొంచి ఉన్నట్టు/నష్టాలు జరిగినట్టు గుర్తించిన సమాచారాన్ని వరుస క్రమంలో తెలియజేస్తూ సమగ్ర నివేదికను అధికారులు సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో.. ప్రమాదాలు పొంచి ఉన్నట్టు గుర్తించినప్పుడు నీటిపారుదల శాఖ అధికారులు తీసుకున్న చర్యలేంటి? నిర్మాణ సంస్థలకు జారీ చేసిన ఆదేశాలేంటి? నిర్మాణ సంస్థలు తక్షణమే మరమ్మతులు చేపట్టాయా? వంటి వివరాలు ఈ నివేదికలో ఉండాలి. ఒకవేళ ముందుజాగ్రత్త చర్యలేమైనా తీసుకుంటే తెలపాలి. చర్యలు తీసుకోకపోతే కారణాలు వెల్లడించాలి. బ్యారేజీల్లో ఏదైనా అసాధారణ పరివర్తన గుర్తించిన సందర్భాల్లో పరికరాల డేటా నమోదు, విశ్లేషణ, అన్వయింపు (డేటా ఇంటర్‌ప్రిటేషన్), వాటి ఆధారంగా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసే విభాగం (అధికారి) ఏది? దీనికోసం ఎలాంటి ప్రొటోకాల్స్ అనుసరిస్తున్నారు? అని అయ్యర్ కమిటీ ప్రశ్నించింది.

జరిగిన తప్పులేంటి? కారకులెవరు?

రాష్ట్ర నీటిపారుదల శాఖలోని వివిధ విభాగాల పనితీరు, సమన్వయాన్ని అర్థం చేసుకోవడంలో భాగంగా శాఖ మౌలిక స్వరూపంపై పలు కీలక ప్రశ్నలను అయ్యర్ కమిటీ సంధించింది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన లోపాలు, లోటుపాట్లను గుర్తించి.. బాధ్యులను ధ్రువీకరించడానికి ఈ సమాచారం కీలకం కానుంది. శాఖలోని అన్ని విభాగాల ఈఎన్‌సీల నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల స్థాయి వరకు ఉన్న అధికారాల క్రమాన్ని తెలియజేసేలా శాఖ ఆర్గనైజేషన్ చార్ట్‌ను సమర్పించాలని కోరింది. బ్యారేజీల నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ (సీడీవో) చీఫ్ ఇంజనీర్, రామగుండం చీఫ్ ఇంజనీర్, క్వాలిటీ కంట్రోల్ అండ్ ఇన్‌స్పెక్షన్ విభాగం చీఫ్ ఇంజనీర్‌తోపాటు ఈఎన్‌సీ(ఓఅండ్ఎం)లు తమ పైఅధికారిగా ఎవరికి రిపోర్ట్ చేస్తారని ప్రశ్నించింది. సీడీవో, క్వాలిటీ కంట్రోల్ అండ్ ఇన్‌స్పెక్షన్ విభాగాలు ఇచ్చే సలహాలు/ఆదేశాలకు ప్రాజెక్టుల కన్‌స్ట్రక్షన్ విభాగం కట్టుబడి ఉంటుందా? అని అడిగింది. బ్యారేజీల గేట్లను ఎత్తే సమయం(ఆపరేషన్ షెడ్యూలింగ్)ను నిర్ణయించడంలో బాధ్యులు ఎవరు? ఈ విషయంలో సీడీవో/ తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబ్(టీఎసఈఆర్ఎల్)ల సలహాను ఏమైనా ఉల్లంఘించారా? అని ప్రశ్నించింది. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జలసంఘానికి (సీడబ్ల్యూసీకి) సమర్పించడానికి ముందు దాని రూపకల్పన, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా పర్యవేక్షణ చేసే విభాగం ఏది? దీనికోసం నీటిపారుదల శాఖలో ఎలాంటి ప్రొటోకాల్స్ ఉన్నాయో తెలపాలి? అని పేర్కొంది.
బ్యారేజీలు నీటి మళ్లింపునకా? నిల్వకా?
మూడు బ్యారేజీల ప్లానింగ్, డిజైన్లు, నిర్మాణాన్ని.. నీటి నిల్వ అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేశారా? లేక నీటి మళ్లింపు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జరిపారా? అన్న కీలక ప్రశ్నను అయ్యర్ కమిటీ సంధించింది. బ్యారేజీలను ప్రారంభించిన నాటి నుంచి నిల్వ స్థాయిలను నెలవారీగా తెలియజేసే నివేదికను సమర్పించాలని కోరింది. బ్యారేజీలకు తనిఖీలు, మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం ఎప్పుడైనా నిల్వలను తగ్గించారా? చేస్తే వివరాలు అందించాలని సూచించింది. ప్రతి బ్యారేజీకి సంబంధించిన నిర్మాణం ప్రారంభం, ముగింపు తేదీలను అందించాలని కోరింది. డీపీఆర్‌ల ప్రకారం మూడు బ్యారేజీల విశిష్టతలను తెలపాలని పేర్కొంది. నిర్మాణంలో వీటిని పాటించారా? ఏమైనా ఉల్లంఘనలు జరిగాయా? అని అడిగింది. బ్యారేజీల నిర్మాణానికి ముఖ్య లక్ష్యాలేంటి? కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు మూడు బ్యారేజీల నిర్మాణానికి అనుమతిస్తూ జారీ చేసిన జీవోలను సమర్పించాలని సూచించింది. డీపీఆర్ మదింపు సందర్భంగా సీడబ్ల్యూసీలోని హైడ్రాలజీ డైరెక్టరేట్, ఇతర డైరెక్టరేట్‌లు అభ్యంతరాలు ఏమైనా తెలిపారా? సీఎసఎంఆర్ఎస్, జీఎసఐ, సీజీడబ్ల్యూబీ వంటి ఇతర సంస్థల కామెంట్లు/అబ్జర్వేషన్లు ఏంటి? నిర్మాణానికి ముందు అన్ని కామెంట్లు/అబ్జర్వేషన్లను పరిష్కరించారా? కామెంట్లు/అబ్జర్వేషన్లు, వాటిపై తీసుకున్న చర్యలను పట్టిక రూపంలో సమర్పించాలని అయ్యర్ కమిటీ కోరింది.



నిర్మాణ దశ డిజైన్లు ఎవరివి?
నిర్మాణ దశలో మూడు బ్యారేజీల డిజైన్లు, బ్యారేజీల వివిధ విభాగాల డ్రాయింగ్స్‌ను రూపొందించింది ఎవరని అయ్యర్ కమిటీ ప్రశ్నించింది. బ్యారేజీల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతాల ఎంపిక కోసం జరిపిన అధ్యయనాలతోపాటు తుది ప్రాంతాల ఎంపికను సమర్థించే కారణాలేంటి? బ్యారేజీల కింద భూగర్భంలో నీటి ప్రవాహంపై చేసిన అంచనాలేంటి? పంపింగ్ ఏర్పాట్లను డిజైన్ చేసే సమయంలో ఈ లెక్కలను పరిగణనలోకి తీసుకున్నారా? అని అయ్యర్ కమిటీ అడిగింది. లోపాలు బహిర్గతమైన తర్వాత మూడు బ్యారేజీలకు నిర్వహించిన సబ్ సర్ఫేస్ జియోలాజికల్/జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్ నివేదికలు సమర్పించాలని అయ్యర్ కమిటీ కోరింది. ఈ పరీక్షలు నిర్వహిస్తే సరిపోతుందా? సర్వేలు, ఇన్వెస్టిగేషన్ల పరిధి.. సీడబ్ల్యూసీ మార్గదర్శకాలు, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉన్నాయా? లేక లోటు ఉందా? అని ప్రశ్నించింది. మేడిగడ్డ బ్యారేజీ ర్యాఫ్ట్, పియర్లు కుంగిపోవడానికి కారణాలేంటి? మూడు బ్యారేజీల పునాదుల కింద ఇసుక కొట్టుకుపోయి బుంగలు ఏర్పడి సీపేజీ జరగడానికి కారణాలేంటి? వచ్చే వానాకాలంలో బ్యారేజీలకు మరింత నష్టం జరగకుండా రక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలేంటి? బ్యారేజీలను రక్షించడానికి తీసుకోవాల్సిన దీర్ఘకాలిక చర్యలేంటి? అని పునరుద్ధరణ పనులపై నీటిపారుదల శాఖ అభిప్రాయాన్ని అయ్యర్ కమిటీ కోరింది.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

**-పాత నేరస్తులు,రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి...**
**-నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.23/ అక్షరం న్యూస్**

రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగులు, జూదం, మట్కా అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మద్యం ,నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సైబర్ నేరగాళ్ళ ఖాతాలలో ఉన్న నగదును పుట్ ఆన్ హోల్డ్ లో ఉంచడమైనదని అన్నారు. అట్టి నగదును కోర్టు ద్వారా కొన్ని మార్గనిర్దేశాలతో భాదితులకు అందజేయడం జరిగితుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి




వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**పోలీస్ శాఖలో బాధ్యతగా, నిబద్దతో పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది**
**గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**

జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు జరిగిన గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణా ముగింపు కార్యక్రమం శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఓఎస్డి సాయి మనోహర్ , పోలీస్ అధికారులకు,సిబ్బందికి వారం రోజులు పాటు జరిగిన ఈ శిక్షణ షెడ్యూల్ ను ఎస్పీ వివరించారు. అనంతరం ఎస్పీ ఈ శిక్షణలో వారం రోజులుగా పాల్గొని నేర్చుకున్న కొత్త విషయాలను గురించి మెలకువలను గురించి అధికారులను, సిబ్బందిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి వారం రోజులు పాటు ప్రత్యేక శిక్షణను అందించిన గ్రేహౌండ్స్ ట్రైనింగ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, చెక్పోస్ట్ ల వద్ద విధులు, వాహనాల ముమ్మర తనిఖీ మరియు ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణ కొరకు ఈ ప్రత్యేక శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం రోజువారి వీధులకు సంబంధించి అధికారులు మరియు సిబ్బందికి తలెత్తుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని వారికి తెలియజేసారు. పోలీస్ శాఖలో బాధ్యతగా, నిబద్ధతో పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఆపరేషన్స్ ఆర్ఐ లాల్ బాబు మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం





**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 23 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలోని కేశవాద్రి కొండపై వెలసిన శ్రీ భూ నీళా సమేత చెన్నకేశవ స్వామి వారి 120వ అధ్యాయన బ్రహ్మోత్సవాలు 19-03-2024 తేది నుండి 26-03-2024 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతుండగా, బ్రహ్మోత్సవాలలో భాగంగా 23-03-2024 తేది శనివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం సందర్భంగా గత 12సంవత్సరాల నుండి జాజాల మోహన్ రావు దంపతులు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం నుండి పట్టువస్త్రాలు, తలంబ్రాలు కళ్యాణానికి తీసుకురావడం జరుగుతున్నందున శనివారం ఆలయ అర్చకులు చంద్రమోహన్ శర్మ ఆద్వర్యంలో వాటిని తీసుకువచ్చి రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం, సోమవారం రథోత్సవం నిర్వహించబడుతుందని కావున భక్తులు ఉత్సవాలలో పాల్గొని చెన్నకేశవ స్వామి పరిపూర్ణ కృపాకటాక్షాలు పోందాలని బ్రహ్మోత్సవాల నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొగిలిపాలెం గ్రామ మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపిటిసి, సేవాదళ్ కార్యకర్తలు, దేవాలయ ధర్మకర్తలు,గ్రామ ప్రజలు,ఇతర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని చెన్నకేశవ స్వామి కళ్యాణాన్ని తిలకించారు.

## మేడిపల్లి సెంటర్ లో స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన ర్యాలీ







**జ్యోతి నగర్ మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

చెత్త వేస్తే జరిమానా విధిస్తామని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 23 వ డివిజన్ మేడిపల్లి సెంటర్ ప్రాంతంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాలా లో చెత్త వేస్తే నీటి ప్రవాహం నిలిచిపోవడంతో పాటు దుర్వాసన వ్యాపిస్తుందని అన్నారు. అలాగే రోడ్లు , బహిరంగ ప్రదేశాల్లోనూ చెత్త వేయకుండా ఇంటి ముందుకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు. ఇంటివద్దనే తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి అందించాలని కోరారు. నగరం పరిశుభ్రంగా ఉంటే స్వచ్ఛ సర్వేక్షన్ లో రామగుండకు ఉత్తమ ర్యాంకు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాం సుందర్ , సూపర్ వైజర్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , కమ్యూనిటి ఆర్గనైజర్ స్వరూప , ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఇస్కాన్ శ్రీ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో "మహాభిషేకం"



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 23 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల అంతర్జాతీయ ఇస్కాన్ శ్రీకృష్ణ చైతన్య మహాప్రభు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహాభిషేకం శ్రీ గౌర పూర్ణిమ (హెూలీ) ఈరోజున తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల ఇస్కాన్ ఫామ్ లో జరుగును హరినామ సంకీర్తనతో గౌర నితాయి కృష్ణ బలరాం మహాభిషేకం, మంగళహారతి, ప్రసాదాలు, భోజనం కార్యక్రమాలు కలవు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాణనాథ ఏ దాస, మేఘనాథ దాస, రాధాకృష్ణ దాస, అంబదాస, సుమంత్ దాస తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన గంటా వెంకట్రావు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 23/ అక్షరం న్యూస్ :**

తెలంగాణ పోలీస్ అకాడమి లో అసిస్టెంట్ డైరెక్టర్ ( అడిషనల్ ఎస్ పి) గా పనిచేస్తున్న గంటా వెంకట్రావు ఆలిండియా పోలీసు బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని రెండు బహుమతులను గెలుపొందారు. మార్చి 18 నుంచి 21 వరకు హైద్రాబాద్ లో జరిగిన ఆలిండియా పోలీస్ బ్యాట్మింటన్ ఛాంపియన్షిప్ 2024 లో 55 ఇయర్స్ ప్లస్ లో రెండు బ్రాంజ్ మెడల్స్ గెలుపొందారు. వీరు గత 25 ఇయర్స్ నుంచి నిరంతర సాధనతో బ్యాట్మింటన్ ఆటకు, పోలీస్ డిపార్ట్మెంట్కు ఎంతో సేవ చేస్తున్నారు. ఆయన 1991 బ్యాచ్ ఎస్సై గా రిక్రూట్ అయి బెస్ట్ ఆఫీసర్ గా గుర్తింపు పొంది రాష్ట్ర, కేంద్ర పతకాలు అన్ని సాధించారు. ఖమ్మం బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా, రాష్ట్ర బ్యాట్మింటన్ సెక్రెటరీ గా సేవలు అందిస్తూ, పోలీస్ డిపార్ట్మెంట్ లో ఇన్వెస్టిగేషన్ ల్లో కూడా ఎన్నో మెడల్స్ పొందారు. 2017 లో జరిగిన ఛాంపియన్ షిప్లో గోల్డ్ మెడల్ పొందారు. ఈ సందర్భంగా అకాడమి డైరెక్టర్ అభిలాష అభినందించారు.

## ఘనంగా అభ్యసన కృత్యాల వేడుకలు




**కోహెడ/సిద్దిపేట,మార్చి 23(అక్షరం న్యూస్)**

కోహెడ మండలం పెరుకలగడ్డ పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా పిల్లల తో ఉపాధ్యాయులు రవివర్మ, మమత నేతృత్వంలో అభ్యసన కృత్యాలు ప్రదర్శన ఘనంగా నిర్వహించారు.ప్రొజెక్టర్ వీడియో పాఠాలు తిలకించి ఇంగ్లీష్ సామర్థ్యాలు నేర్చుకునేవిధంగా ప్రధానోపాధ్యాయులు రవివర్మ పాఠాలను ప్రదర్శన చేశారు. హెూలీ సందర్భంగా వివిధ రకాల రంగులతో పిల్లలు పాటలు పాడుతూ జాజిరి ఆటలు ఆడారు.జాజిరి ఆటలో జల పరిరక్షణ కోసం పాటలు పాడారు.సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి గారు శ్రీ భాస్కర్ గారు పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన కృత్యాలను పరిశీలించి ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల వీడియో పాఠాలను తిలకించి అభినందించారు.జల రక్షణ జాజిరి చైతన్య పాటకు అభినందిస్తూ ఉపాధ్యాయులు రవివర్మ గారిని మెమెంటో తో సన్మానించారు.ఈ కార్యక్రమంలోవిద్యార్థుల తల్లితండ్రులు, సీఆర్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో బెదిరించిన యువకుడి అరెస్ట్

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 23 (అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో కత్తితో దాడి చేసిన యువకుడిని ముల్కనూర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసారు. ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల మేరకు ముల్కనూర్ గ్రామానికి చెందిన చిదురాల అర్జున్ అనే వ్యక్తిపై మండలంలోని వంగర గ్రామానికి చెందిన కమ్మగోని సాయి అనే వ్యక్తి శుక్రవారం కత్తితో దాడి చేసాడు. బాధితుడు అర్జున్ పోలీసులకు పిర్యాదు చేయగా నిందితున్ని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. బాధితుడు అర్జున్, నిందితుడు సాయికి మధ్య డబ్బుల విషయంలో గొడవతోనే దాడి జరిగినట్లు తెలుస్తుంది.

## బెల్య నాయక్‌కు అభినందనలు తెలిపిన రవి గౌడ్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 23:**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ గా బెల్యా నాయక్ ను నియమించిన సందర్భంగాశనివారం ఆయనను రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ మర్యాదపూర్వకంగా గాంధీభవన్ లో కలసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుగులోత్ కొమురెల్లి, దేవ స్వామి, మల్లేష్ నాయక్ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీను నాయక్

**నల్గొండ/ అడవిదేవులపల్లి/ మార్చి 23/ అక్షరం టౌన్ న్యూస్ :**

అడవిదేవులపల్లి మండల పరిధిలో 11కేవీ లైన్ల లో చెట్లు తొలగించే కార్యక్రమం ఉన్నందున 33/11కేవీ ఉల్సాయి పాలెం సబ్ స్టేషన్ ల పరిధిలో అడవిదేవులపల్లి ముదిమాణిక్యం, సత్రశాల, ఉల్సా పాలెం, బంగారిగడ్డ, ఇంద్రానగర్, తాటి చెట్టు తండా, చాంప్లా వస్త్రం తండా, జీలకర్ర కుంట తండా, హేము తండా గ్రామాలకు ఆదివారం మార్చి 24 వ తారీకు నాడు ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.కావున కరెంటు గృహ వినియోగదారులు, మరియు వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించి మీకు కలిగిన అంతరాయమునకు సహకరించగలరని అసిస్టెంట్ ఇంజనీర్ లావూడి శీను నాయక్ తెలిపారు

## చట్టి బరైతు బొగ్గు గని కమర్షియల్ ఆపరేషన్ ప్రకటించిన ఎన్టిపిసి



**జ్యోతి నగర్ మార్చ్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి మైనింగ్ లిమిటెడ్ జార?ండ్లోని శెట్టిబరైతో బొగ్గు గని శనివారం కమర్షియల్ ఆపరేషన్ డిక్లేర్ చేసింది ఏప్రిల్ ఒకటి గురించి ఇది అమల్లోకి వస్తుంది. ఎన్టిపిసి లిమిటెడ్ 2016 నుంచి బొగ్గు ఉత్పత్తి రంగంలో ప్రవేశించింది. ఎన్టిపిసి మైనింగ్ లిమిటెడ్ ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రస్తుతం నాలుగు బొగ్గు గనులు నిర్వహిస్తోంది. జార?ండ్లోని పక్రి పరవాడి మొట్టమొదటి బొగ్గు గని. ఇదే రాష్ట్రంలోని చాట్టి బరైతు గత ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభించింది. ఎన్టిపిసి ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలోని దూలంగా చత్తీస్గడ్ లోని తలైపల్లి బొగ్గు గనుల లో ఉత్పత్తి జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఎన్ టి పి సి కి మొత్తం 10 బొగ్గు బ్లాక్ లు కేటాయించగా మందాకిని బి బ్లాక్ ను తిరిగి అప్పగించింది. 9 బొగ్గు గనుల్లో 5 గనుల ఉత్పత్తి ప్రారంభమైంది. 2016లో పక్రీబరవాడి బొగ్గు గల లో ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభమైంది. 2030 నాటికి ఏడాదికి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతో ఎన్టిపిసి కార్యకలాపాలు నిర్వహిస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ఎన్టీపీసీ ఇప్పటివరకు వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. 2019 నాటికి 50 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా ఈ ఏడాది 77% వృద్ధితో ఉత్పత్తిలో ముందంజలో ఉంది. జార?ండ్ రాష్ట్రంలోని హజారీబాగ్ జిల్లాలో ప్రారంభమైన చట్టబర యితి బొగ్గు గని అనేక ఆందోళనల మధ్య ఉత్పత్తి ప్రారంభించింది.

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ని కలిసిన. వంకాయలపాటి రాజా.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 23/ అక్షరం న్యూస్ :/**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ప్రకటించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు వంకాయలపాటి రాజా శనివారం కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి కోరారు. ఢిల్లీ వెళ్లి కేసి వేణుగోపాలన ఇతర కాంగ్రెస్ పెద్దలను కూడా కలిసి ఎంపీ టికెట్ తనకే కేటాయించాలని రాజా కోరారు.

## గౌరెడ్డిపల్లి లో ఘనంగా సర్దార్ భగత్ సింగ్ 90 వ వర్ధంతి .

**నాగర్ కర్నూల్ జిల్లా/ తెల్కపల్లి/ మార్చి 23(అక్షరం న్యూస్)**

విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ 90 వ వర్ధంతి పురస్కరించుకుని మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి లో భగత్ సింగ్ యువజన సంఘం అధ్యక్షుడు భుశనమోని మల్లేష్ అధ్యక్షతన ఘనంగా వర్ధంతి నిర్వహించి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ. బ్రిటీష్ సామ్రాజ్య వాదుల నుండి భారత దేశ విముక్తి కోసం దేశ స్వాతంత్ర్య పోరాటలో పాల్గొని నూనూగు మీసాల వయస్సు 23 సంవత్సరాలకే ఉరి కంబాన్ని ముద్దాడిన యోదుడు సర్దార్ భగత్ సింగ్ ఆయన ఆశయాలు పుణికి పుచ్చుకుని యువత సమాజ శ్రేయస్సు కోసం నడుంబిగించి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు చెన్ రెడ్డి వెంకట్ రెడ్డి సూర్య బాల గౌడ్ మాజీ ఎంపీటీసీ ఎల్లికంటి రామకృష్ణ సిపిఐ జిల్లా సమితి సభ్యులు సూర్య శంకర్ గౌడ్ గ్రామ పెద్దలు కొమ్ముల కృష్ణయ్య సందరాజు శేఖర్ దస్తగిరి భగత్ సింగ్ యువజన సంఘం సభ్యులు గ్రామ యువకులు భీమయ్య శ్రీను రాములు సురేష్ నరేష్ సాయిరాం



# అంతర్ రాష్ట్ర కాపర్ వైర్ (ట్రాన్స్ఫార్మర్) దొంగల ముఠా అరెస్ట్

**చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసిన ఎన్టీపీసీ పోలీసులు..**
**నిందితులు అందరు యువకులే, గ్రామశివారు లో గల ట్రాన్స్ఫార్మర్ లే టార్గెట్ ...**
**జల్సాల కోసం పగటి పూట రెక్కి లు రాత్రి పూట చోరీలు**
**గోదావరిఖని ఎ సి పి మడత రమేష్ వివరాలు వెల్లడించారు**

గత కొద్ది కాలం నుండి రామగుండము కమీషనరేట్ పరిధీ లో వరుసగా ట్రాన్స్ఫార్మర్ లు పగులగొట్టి కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడుతూ, రైతులకు మరియు విద్యుత్ శాఖ కు తీవ్ర నష్టం కలిగిస్తున్న దాని పై, ఉన్నత అధికారులు ఇట్టి నేరాలను చేదించాలానే నిర్దిష్ట ఆదేశాల మేరకు, ఎస్సై ఎన్టిపిసి గారు గోదావరిఖని డివిజన్ క్రైమ్ టీం తో కలిసి ఇట్టి కేసులను ఎలాగైనా చేదించాలనీ ఛాలెంజ్ గా తీసుకొని, లితేదీ 23.03.2024 రోజున ఉదయం 11 00 గం' ల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు గౌతమినగర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పైన తెలిపిన నిందితులు గుర్రాల చంటి, గుర్రాల సుధాకర్, కోట వంశీలు దొంగ సొత్తు అయిన కాపర్ వైర్ (100 %ఖ+%) ను ట్రాలీ లో వేసుకొని, వారికి ముందు గుర్రాల మనోజ్, గుర్రాల రాజేష్ ఏ రాజు లు వారి యొక్క మోటార్ సైకిళ్ల పై ఎన్టిపిసి కి వస్తుండగా, మార్గ మధ్యములో గౌతమినగర్ సెంటర్ వద్దలి, వాహనాల తనిఖీ లో ఎన్ టి పి సి పోలీసు వారు నిందితులను చాకచక్యంగా పట్టుకుని విచారించగా అట్టి కాపర్ వైర్ దొంగిలించినట్లుగా తెలిసింది. ఈ విధంగా వారు దొంగతనాలకు పాల్పడుతూ దొంగిలించిన కాపర్ వైర్ ను గోదావరిఖని ఏరియా లోని విజయ్ సింగ్, ఎల్లెష్ (రిసివేర్స్) లతో పాటుగా, గ్రామాలలోకి వచ్చి పాత ఇనుప సామాను కొనే గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి తద్వారా వచ్చే డబ్బుల తో జల్సాలకు పాల్పడుతున్నట్లు విచారణ లో తెలిసింది. ఇట్టి నిందితులను దర్యాప్తు అనంతరము కోర్ట్ లో రిమాండ్ నిమిత్తం హాజరు పరచబడును. ). గుర్రాల చంటి తండ్రి :పెద్దులు, వయసు: 27 సం, కులము: ఏరుకల/గిరుకల, %=/శ్రీ% రాజీవనగర్, గోదావరిఖని,

2). గుర్రాల మనోజ్ తండ్రి: పోషమల్లు, వయసు:3 0 సం, కులము: ఏరుకల/గిరుకల, %= /శ్రీ% మార్కండేయ కాలనీ, గోదావరిఖని,

3) గుర్రాల సుధాకర్ తండ్రి: గంగారం , వయసు: 23 సం, కులము: ఏరుకల/గిరుకల, %= /శ్రీ% సంజయ్ గాంధీ నగర్, గోదావరిఖని,

4) గుర్రాల రాజేష్ ఏ రాజు తండ్రి: మైసయ్య , వయసు: 28 సం, కులము: ఏరుకల/గిరుకల, %= /శ్రీ% రాజీవ్ నగర్, గోదావరిఖని,

5) కోట వంశీ తండ్రి: కొమురయ్య , వయసు: 23 సం, కులము: ఏరుకల/గిరుకల, %= /శ్రీ% రాజీవ్ నగర్, గోదావరిఖని,



నిందితులు పగటి పూట మోటార్ సైకిళ్ల పై చుట్టూ ప్రక్కల ఏరియాలలో తిరుగుతూ దొంగలించాడనికి వీలుగా ఉన్న టాన్స్ఫార్మర్స్ లను గుర్తించి, రాత్రి సమయం లో ట్రాలీ ఆటో లో వెళ్లి ఎవరైనా వస్తే సమాచారం అందించడానికి నిందితులల్లో ఇద్దర్ని కాపలాగా ఉంచి, మిగిలిన వారు టాన్స్ఫార్మర్స్ లను ఒక కర్ర తో కింద పడవేసి వారి వెంట తీసుకు వెళ్ళిన పానలతో విప్పి అందులో ఉన్న కాపర్ వైరును దొంగలించుకొని వెళ్తుండటం. ఇట్టి కాపర్ వైరును మేము ఎన్టిపిసి ఏరియా లో అమ్ముకొని వచ్చిన డబ్బులను సమానంగా పంచుకొని జల్సాలకు పాల్పడుతున్నారు.
నిందితుల పై నమోదు అయిన నేరాల వివరాలు.నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు...
నిందితులు పైన తెలిపిన 18 కేసులలో కొల్లగొట్టిన ట్రాన్స్ఫార్మర్స్ - 22, 100 కిలోల కాపరు వైరు ఒక ఆటో ట్రాలీ రెండు బైకుల ఉన్నాయి
.పరారి లో ఉన్న నిందితుల వివరాలు...
1) కోట రాజశేఖర్
2) కోట సంతోష్
3) విజయ్ సింగ్ (రిసివేర్)
4) ఎల్లెష్ (రిసివేర్)
నిందితుడిని పట్టుకోవడంలో శ్రమించిన పోలీసుల వివరాలు... ఆయన చెప్పారు
జి.అజయ్ బాబు, సి ఐ, రామగుండము ఆధ్వర్యంలో...
.టి ఉదయ కిరణ్, ఎస్సై ఆఫ్ పోలీస్, ఎన్ టి పి సి ఎన్. మల్లిఖార్జున్, పి సి, ఎన్ టి పి సి టి. అంజయ్య , పి సి, ఎన్ టి పి సి
దుబాసి రమేష్, పి సి, మంథని, . జె. రమేష్, పి సి, కమాన్ పూర్
నిందితులను పట్టుకోవడం లో శ్రమించిన అధికారులను, సిబ్బందిని గోదావరిఖని ఎ సి పి శ్రీ మడత రమేష్ తగు రివార్డులు ఇచ్చి అభినందించారు

## ఎంజీఐటీలో కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు

**ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు**





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 23/ అక్షరం న్యూస్ :**
ఇది జ్ఞానం యుగం అని డిజిటలైజేషన్ ద్వారా అంకుర పరిశ్రమలలోని అన్ని సవాళ్లకు సమాధానం కనుగోనవచ్చునని రక్షణ రంగ పరిశోధన సంస్థ(డిఆర్డివో) డిఎస్పి డైరెక్టర్ డాక్టర్ అనుపమ్శర్మ అన్నారు. గండిపేట్లోని ఎంజీఐటీ కళాశాలలో గత బుధవారం నుంచి నిర్వహిస్తున్న కళాశాల సాంకేతిక సాంస్కృతిక వార్షికోత్సవం నిర్వాణ%--%2024 శనివారం ముగిసింది. కళాశాల ఆవరణలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో పాటు వాయిస్ హంట్, లైవ్ జైవ్, మ్యూజికల్ చైర్స్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య హజరైన అనుపమ్శర్మ మాట్లాతూ విద్యార్థులు అన్ని రంగాలలో పాల్గొన్నప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు. రాజపుష్ప ప్రాపర్టీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.శ్రీనివాస్రెడ్డి, గ్రీన్కో గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శేషగిరిరావులు మాట్లాడుతూ విద్యార్థులు అకాశమే హద్దుగా తమ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటూ దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోనే దిశగా కష్టపడాలని సూచించారు. కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. చివరగా నిర్వహించిన డీజేలో విద్యార్థులు తమ నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాణ%--%24 వైస్ చైర్మన్ డాక్టర్ కె.రామాంజనేయులు అకాడామిక్ టాపర్స్కు బంగారు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయేషాఖహన, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్,రాజ్ గురు సుఖ్ దేవ్ వర్థంతి

**- ఎంసిపిఐ ఆధ్వర్యంలో నిర్వహణ...**



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 23/అక్షరం న్యూస్:-**
భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి కేసముద్రం మండల కేంద్రంలో ఎం సిపిఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా వారి చిత్రపటానికి ఎంసిపిఐ (యు) పార్టీ మండల కార్యదర్శి ఎస్కే సలీం,బీసీ జాక్ మండల కో కన్వీనర్ సామల నరసయ్య లు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో ఎంసిపిఐ (యు)పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ..దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిని తరిమికొట్టడానికి వారు సమావేశం జరుపుకుంటున్న పార్లమెంటులో బాంబు విసిరి భయకంపితుల్ని చేసిన దీశాలురు అని అన్నారు.వారిని 1931 మార్చి 23న ఉరి తీయబడ్డారు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారి ఆశయాల కోసం,వారి పోరాటాలను ఆదర్శంగా తీసుకొని సబ్బండ వర్గాల ప్రజానీకం గొంతెత్తి హక్కుల కొరకు పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐసిటియు నుండి సముద్రాల మల్లయ్య,గంద్రకోటి యాకన్న,ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాటోత్ బిచ్చా నాయక్,మండల నాయకులు దయ్యాల కుమార్,ఏఐఎఫ్టివై నుండి ధరావత్ రమేష్, బీసీ జాక్ మండల కన్వీనర్ కొలిపాక వెంకన్న, ఐలయ్య,రవి,రాజు,సత్తి,కేవ్లా,చిట్ల సాంబ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## భగత్సింగ్కు నివాళులర్పించిన షహీద్ దివస్ నవయువ యూత్ క్లబ్ సభ్యులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 23/ అక్షరం న్యూస్ :**



రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో మధుబన్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో శనివారం షహీద్ దివస్ నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దెవ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమివేయడానికి, భారతమాత విముక్తి సంకెళ్లను తెంచడానికి అతి చిన్న వయసులో ఉరి కంబాల కు వేలాడిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ గుర్తు చేశారు. అధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గొంట్యాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ ముగ్గురు ధైర్య శాలులు నిండు యవ్వనంలో ఉండి, వారి ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారి తదనంతర తరాలు స్వేచ్ఛా వాయువులను పీల్చుకోగలగాలనే ఆశయంతో వారు అలా చేశారన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులను ఎన్నటికీ మరవమన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యాక్షుడు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యల శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు కుడికల
రాజేశ్వరి, శోభ, డి సునీత, సాయి, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 23/ అక్షరం న్యూస్ : వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అత్తాపూర్ లోని రాష్ట్ర కార్యాలయం లో నియామక పత్రాన్ని అధ్యక్షుడు వేముల వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వడ్డెరుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.



## ఆన్వెల్ దినోత్సవ సందర్భంగా అలరించిన పిల్లలు




**ఓదెల/ పెద్దపల్లి మార్చి 23(అక్షరం న్యూస్)**
ఓదెల మండలంలోని పెద్ద కొమిర ప్రాథమిక మండల పరిషత్ పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ ఆధ్వర్యంలో అన్వేల్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏడవ తరగతి పూర్తయిన విద్యార్థులు వారి పెద్ద మనసుతో చదువుకున్న మమకారంతో పాఠశాలకు ఒక టేబుల్ ఫ్యాన్ బహూకరించారు ఈ సందర్భంగా విద్యార్థులను సహృదయంగా ప్రతి ఒక్కలకు కృతజ్ఞతలు తెలియజేసిన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ సందర్భంగా పై అధికారుల ఆదేశాలతో అమ్మ ఫౌండేషన్ తరపునుండి మహిళా సంఘాల వివో అధ్యక్షురాలను తాత్కాలిక చైర్మన్ ఎన్నుకోవడం జరిగిందని తాత్కాలిక చైర్మన్గా క్షణవేన సరోజన ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిచ్చి మంచి గుణగణాలు నేర్పిస్తే విద్య గురువులు వారిని ప్రయోజవంతులుగా చేసి ప్రపంచానికి పరిచయం చేస్తారని తప్పకుండా మా విద్యార్థుల యొక్క విజయాల వెనుక గురువుల కృషి ఎంతో ఉందని అదేవిధంగా ఏడవ తరగతి ముగించుకొని వెళ్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఎక్కడున్నా మంచి ర్యాంకులు సాధించి అన్నిట్ల మంచి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తున్నామని అన్నారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లలంతా ఉల్లాసంగా ఉత్సవంగా నృత్యాలు చేసి పలువురిని అలరించారు
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్ కిరణ్ సత్యం ఓంకార్ సర్వేశ్వర్ తో పాటు తాత్కాలిక విద్యా కమిటీ చైర్మన్ సెనవేనా సరోజన సిపి పద్మలత తో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి : బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 23/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బి బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ కుమార్ ల ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా బి.సువర్ణ ను నియమించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మైనారిటీ అధ్యక్షులు అయుబ్ ఖాన్ లను నియమించారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టింకు రెడ్డి, అద్నాన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన లక్ష్మినేత్రాలు దానం

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 23 (అక్షరం న్యూస్)**



ఓదెల గ్రామానికి చెందిన ముంజాల లక్ష్మి అనారోగ్యకారణలతో మృతి చెందగా మృతురాలు నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు.అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా ఎల్విపి గోదావరిఖని ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఉపేందర్ ద్వారా నేత్రాలను సేకరించి , హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు. కుటుంబం దుఃఖంలో ఉండి కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుట కు ముందుకు వచ్చిన కుమారులు మహేందర్ భార్య స్రవంతి...రాజు భార్య..సోనీ కూతురు కోమల ..శ్రీనివాస్ ల కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,రమేష్, రాజమౌళి పృథ్వీరాజ్ ,వాసు,,సారంగం,డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ వేణు, క్యాతం.మల్లేశం. వెంకటేశ్వర్లు రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయలక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బెణిగోపాల్ త్రివేది అభినందనలు తెలిపారు.

## అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉప్పునూరి నాగయ్య

**పదవి విరమణ పొందిన నాగయ్య కుటుంభ సభ్యులను తన వాహనంలో ఇంటికి పంపి ఆదర్శంగా నిలిచిన మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ బోర్ వెల్ మెకానిక్ ఉప్పునూరి నాగయ్య పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.23/ అక్షరం న్యూస్**
కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో బోర్ వెల్ మెకానిక్ గా అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉప్పునూరి నాగయ్య పదవి విరమణ పొందిన అనంతరం శేష జీవితం కుటుంభ సభ్యులతో ఆనందంగా గడపాలని మున్సిపల్ కమిషనర్ శేషాన్జన్ స్వామి ఆకాంక్షించారు. శనివారం ఉప్పునూరి నాగయ్య పదవి విరమణ పొందడంతో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శేషాన్జన్ స్వామి ఆధ్వర్యంలో నాగయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల పాటు అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, నాగయ్య అందరికీ ఆదర్శప్రాయుడు అయ్యాడని అన్నారు. ఆయన శేష జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఉన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన నాగయ్యను మున్సిపల్ కమిషనర్ శేషాన్జన్ స్వామి తన వాహనంలో కుటుంబ సభ్యులతో పాటు అతన్ని ఇంటికి పంపి ఆదర్శంగా నిలిచారు .ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, శానిటైజర్ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రుక్మపూర్ లో లేదర్ ఇండస్ట్రీ గూర్చి సుడా చైర్మన్ ని కలిసిన కోత్తూరి రమేష్

**-లేదర్ ఇండస్ట్రీ సాధన, చర్మ కారుల ఉత్పత్తి దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**
**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని కలిసినసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోత్తూరి రమేష్, సంఘము సభ్యులు**

**చొప్పదండి/ కరీంనగర్,మార్చి 23 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి నియోజకవర్గం లోని చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ లో లేదర్ ఇండస్ట్రీ గూర్చి కరీంనగర్ లోని సిటీ కాంగ్రెస్ కార్యాలయములో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని లేదర్ ఇండస్ట్రియల్ సాధన చర్మకారుల ఉత్పత్తిదారుల సమక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని 134 ఎకరాల భూమి కబ్జా జారు గురి అయిందని, తమ ద్వారా ఉమ్మడి జిల్లా మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి మాదిగ చర్మకారులకు న్యాయం జరిగేలా విధంగా చూడాలని కోరినారు.సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తూరి రమేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ఆనంద్,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాలోతు మహాలక్ష్మి,హస్తపురం తిరుమల శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# కామేపల్లి పిఎసిఎస్ నూతన వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబుని అభినందించిన డిసిసి బి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)

కామేపల్లి పిఎసిఎస్ నూతన వైస్ చైర్మన్ గా ఎన్నుకోబడిన కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాంబాబును ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ వారి స్వగృహంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఇటీవల కామేపల్లి పిఎస్ఎస్ చైర్మన్ తీర్థాల చిదంబరావు మరియు వైస్ చైర్మన్ కాట్రాల రోశయ్య పై 11 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం వలన వారిరువురిని తొలగించడం జరిగింది. ఈ నేపథ్యంలో తిరిగి వైస్ చైర్మన్ గా మరియు తాత్కాలిక చైర్మన్ గా గుజ్జర్లపూడి రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రైతులకు నిష్పక్షపాతంగా, రాజకీయ పక్షపాతం లేకుండా పారదర్శకతతో సేవలు చేయాలని, సూచించారు. దీనికి డిసిసిబి డైరెక్టర్ గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి మత్స్య సహకార సంఘ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ భానోత్ నరసింహనాయక్ పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 23 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయానికి విద్యుత్ ఏఈ లక్ష్మణ్ నాయక్, సుజాత దంపతులు ప్రభుత్వ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను శనివారం గ్రంథాలయానికి వితరణగా అందించారు. నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలు రాసేందుకు పుస్తకాలు దోహదపడతాయని గ్రంథాలయానికి అందజేసినట్లు ఏఈ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసిన లక్ష్మణ్ నాయక్ దంపతులను గ్రంథాలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య,డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మాట్ల వెంకటస్వామి, ద్యాగల సారయ్య, తాళ్ల వీరేశం, లైనింగ్ ఇన్స్పెక్టర్ విజయ్, శారద తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి...**



మహబూబాబాద్/కేసముద్రం /మార్చి23/అక్షరం న్యూస్:- చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,చట్టం దృష్టిలో అందరూ సమానులేనని,చట్టాన్ని ఉల్లంగిస్తే శిక్షలు తప్పవని అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి అన్నారు.శనివారం నాడు కేసముద్రం మండలం తాల్లపూసపల్లి గ్రామంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు...మోటరు వాహనాల చట్టం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సు,ఇన్సూరెన్స్ తీసుకోవాలని,హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు.ఆటోలలో వెళ్లినప్పుడు డ్రైవర్ తో పాటు నలుగురు మాత్రమే ప్రయాణించాలని అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని,అనుకోని ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ రాదని తెలిపారు.ఈ మధ్యకాలంలో ఆడపిల్లలు మరియు స్త్రీల పైన అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని,వారి పట్ల ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.మెయింటెనెన్స్ చట్టం గురించి తెలుపుతూ ఈ రోజుల్లో చాలామంది కనిపెంచిన తల్లిదండ్రులను,కట్టుకున్న భార్యను,పిల్లలను నిర్లక్ష్యం చేస్తూ వారిని వదిలేస్తున్నారని అలాంటి బాధితులు ఎవరైనా ఉంటే 125 సిఆర్పిపి క్రింద భరణం కోరే హక్కు ఉంటుందని తెలిపారు.ఎవరైనా బాధితులు తమ తమ ఆర్థికలేమి కారణాల వలన న్యాయాన్ని పొందలేక పోయినట్లయితే,న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని కారణంగా న్యాయాన్ని పొందలేకపోయినట్లయితే వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయవాదిని నియమించుకుని న్యాయాన్ని పొందవచ్చని తెలిపారు.అదేవిదంగా ప్రి లిటిగేషన్ కేసుల ద్వారా కూడా న్యాయాన్ని పొందే అవకాశం ఉందని తెలిపారు.అనంతరం గ్రామ ప్రజలు తమ గ్రామములో వీధి కుక్కలు మరియు కోతుల బెడద ఎక్కువగా ఉందని వారినుండి గ్రామస్తులను కాపాడే విదంగా చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు,కేసముద్రం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు...

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య, ఉపాధి కోసం ఉద్యమిద్దాం...

**పి డిఎస్ యు - పివైఎల్**

ఖమ్మం/తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)

పి డి ఎస్ యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి... గత రెండు దఫాలుగా విద్యార్థి, యువతకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు

**అమలు చేయని బీజేపీ ని నిలదీయండి..**

**నామాల ఆజాద్, ఆవుల అశోక్...**




దేశంలో మతం, మూఢనమ్మకాలు, దేశ ప్రగతికి అంద విశ్వాసాలుగా, మత మౌఢ్యం ఓ పెద్ద అడ్డంకిగా తయారయ్యాయని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన ఎన్ ఆజాద్ తెలిపారు. స్థానిక ఎస్ ఆర్ %ఆ% బిజిఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పి డి ఎస్ యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో జరిగిన భగత్ సింగ్ 93 వర్ధన్ సభలో వారు ముఖ్యవక్తలుగా పాల్గొని ప్రసంగించారు.గత పది సంవత్సరాలుగా పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాల్లో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని తుంగలో త్రొక్కినందుకు బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం, అంటరానితనం రుగ్మతలు లేని సమాజం కోసం కృషి చేయడమే భగత్ సింగ్ అర్పించే నిజమైన నివాళులన్నారు.దేశంలో విద్యను భ్రష్టు పట్టించడం కోసం, విద్యా కాషాయకరణ చేయడం కోసం, ప్రభుత్వాలు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని వారు దుయ్యాబట్టారు. దేశంలోని ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి విద్యను కార్పోరేట్, విదేశీ కంపెనీలకు ధారాదత్తం చేసే దిశగా అడుగులు వేస్తున్న మోడీ ప్రభుత్వ కుట్రలకు త్రిప్పి కొట్టలన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో మత భావాలజలమును పెంచి పోషిస్తున్న అర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలకు వ్యతిరేకంగా నిలబడటమే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి అవుల అశోక్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం లేకుండా చట్ట బద్ద సంస్థలను స్వయం ప్రతిపత్తి లేకుండా నిర్వీర్యం చేస్తున్నాయని వారు విమర్శించారు. దేశంలో ప్రతిపక్షం లేకుండా ప్రశ్నించే వారిని అరెస్ట్ చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంచుకొని భగత్ సింగ్ బాటలో ముందుకు సాగాలని వారు పులుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటేష్ పి వై ఎల్ ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సురేష్, జిక్కుల భరత్, నగర కార్యదర్శి రవీందర్, పిడిఎస్యు ఖమ్మం నగర కార్యదర్శి కరుణ్, నాయకులు శ్రీకాంత్ లాల్ పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెంకుటిల్లు దగ్ధం.. రూ 80 వేల అస్తి నష్టం





జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )

ఫిబ్రవరి 23: మండలంలోని ఖిలాషాపూర్ లో షార్ట్ సర్క్యూట్,తో ఓ పెంకుటింట్లో మంటలు చెలరేగి రూ 80 వేల విలువైన వస్తువులు దగ్ధమైన సంఘటన శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బండి శంకర్-పద్మ దంపతులు అద్దె పెంకుటింట్లో నివాసముంటున్నారు. హనుమాన్ మాలదారుడైన శంకర్ గ్రామంలోని అంజనేయస్వామి ఆలయ సన్నిదిలోనే ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి బార్య పద్మ పిల్లలతో ఇంట్లో నిద్రపోయారు. అర్ధరాత్రి దాటాక షార్ట్ సర్క్యూట్ తో మంటల వేడి రావడంతో పద్మ ఒక్కసారిగా లేచి పిల్లలతో బయటకు పరిగెత్తి భర్తకు సమాచారమిచ్చింది. వెంటనే శంకర్ సహచర మాలదారులతో కలిసి ఇంటికి చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను బిందెలతో నీళ్లు చల్లి ఆర్పారు. అప్పటికే ఇంట్లో ఉన్న బట్టలు, ఇంటి సామాగ్రి మంటలకు దగ్ధమయ్యాయి. సంఘటనతో రూ 80 వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాదితుడు శంకర్ వాపోయారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ముప్పిడి శీధర్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అలర్ట్

- **తెలంగాణ, మహారాష్ట్ర, చతీష్ ఘడ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం.**
- **రామగుండం సిపి ఎం శ్రీనివాసులు ఐపిఎస్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 23/అక్షరం న్యూస్:

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ,చతీష్ ఘడ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్ లో శనివారం అంకిత్ గోయల్, ఐపీఎస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, గడ్చిరోలి ఆధ్వర్యంలో ప్రత్యేకంగాసమావేశమయ్యారు ఇట్టి సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజీ) అధ్యక్షత వహించి, రాబోయే ఎన్నికల దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలోనిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మెదట గా రామగుండం పోలీస్ కమీషనర్,ఆసిఫాబాద్ ఎస్పీ,భూపాలపల్లి ఎస్పీ , మంచిర్యాల డీసీపీ రామగుండం కమీషనరేట్ ఆఫీస్ లో ఉన్న హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశం కి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సమావేశం లో అధికారులు మాట్లాడుతూ మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు, మూడు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన





గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎం బి డబ్ల్యు వారెంట్స్ ల విషయం లో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించు కోవాలని, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని.సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో ఎం.శ్రీనివాస్, ఐపీఎస్ సీపీ రామగుండం,అంకిత్ గోయల్, ఐపీఎస్ డిప్యూటీ, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, గడ్చిరోలి,.జగదీష్ ఎన్.మీనా, డి వ్కె.ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఓ పి ఎస్), సి ఆర్ పి ఎఫ్ ,గడ్చిరోలి,నీలోత్పల్. ఐపీఎస్ ఎస్పి , గడ్చిరోలి,నిఖిల్ పింగళే, ఐపీఎస్,ఎస్పీ గోండియా, కిరణ్ ఖరే, ఐపీఎస్, ఎస్పీ భూపాలపల్లి, కె సురేష్ కుమార్, ఐపీఎస్ ఎస్పీ ఆసిఫాబాద్,అశోక్ కుమార్, ఐపీఎస్ డీసీపీ మంచిర్యాల,కుమార్ చింత, ఐపీఎస్ ఎస్పీ, గడ్చిరోలి (అడ్మిన్) యతీష్ దేశ్‌ముఖ్, ఐపీఎస్ ఎస్పీ.గడ్చిరోలి (ఆపరేషన్స్).ఎం.రమేష్, ఐపీఎస్ ,అదనపు ఎస్పీ,.అబే,వైభవ్ బంకర్, ఐపీఎస్, అదనపు ఎస్పీ.బీజాపూర్ (ఆపరేషన్స్),సందీప్ కుమార్ పటేల్, ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ, భానుప్రతా పూర్ (కంకేర్). రాబిన్సన్ గురియా.ఐపీఎస్ అడిషనల్ ఎస్పి,నారాయణపూర్.తాజేశ్వర్ దివాన్, డి వై ఎస్ పి (ఓ పి ఎస్).మొహల్లా-మన్పూర్,అజీత్ ఓగ్రే, డి వై ఎస్పీ (ఓ పి ఎస్), రాజ్‌నంద్‌గావ్.సుబాస్ షిండే, ఎస్ డి పీ ఓ ,ధనోరా,విశాల్ నాగర్గోజే, డి వై ఎస్ పి (ఓ పి ఎస్) , గడ్చిరోలి,రవీంద్ర భోసలే, ఎస్ డి పి ఓ, కురె?డ, శ్రీ.సూరజ్ జగ్తాప్, ఎస్డిపిఓ ,గడ్చిరోలి,జగదీష్ పాండే, ఎస్డిపిఓ, పెంధారి, చైతన్య ఎస్డిపిఓ ఎటపల్లి,.యోగేష్ రంజన్కర్, ఎస్డిపిఓ, హెదారి,అజయ్ కోకాటే, ఎస్డిపిఓ, అబేరి, అమ్మర్ మోహితే ఎస్డిపిఓ,భామ్రాగడ్,శశికాంత్ దుసుర్కర్, ఎస్డిపిఓ, జిమలగట్ట,సందేశ్ నాయక్ ఎస్ డి పి ఓ,సిరోంచ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంగా చదవాలి

- **భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలి.**
- **విశ్రాంత రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఏ.శ్రీరాములు**




నాగర్ కర్నూల్ మార్చి 23(అక్షరం న్యూస్) విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపిస్తు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువాలని విశ్రాంత రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఏ శ్రీరాములు విద్యార్థులకు సూచించారు శనివారం మండల కేంద్రము లోని కే కే రెడ్డి పాఠశాల వార్షికోత్సవం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు విద్యార్థులు తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని సమాజం లో తమ తల్లిదండ్రుల కు విద్యను అభ్యసించిన పాఠశాల కు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే.లక్ష్మారెడ్డి అద్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి పాఠశాల సలహాదారు డాక్టర్ కే రఘురాం రెడ్డి ప్రిన్సిపాల్ ప్రభాకర్ బాలు పాషా తదితరులు మాట్లాడారు అనంతరం పాఠశాల విద్యార్థులు చే నిర్వహించిన నృత్యాలు డ్రామాలు ఆకట్టుకున్నాయి.

## ఈడి సీబీఐ ఐటీ ల పేరుతో ప్రతిపక్షలపై దాడి అరెస్టులను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రం లో సిపిఎం నిరసనలు



వికారాబాద్, మార్చి 23, అక్షరం న్యూస్ :
వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం మళ్ళీ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలు సరైన పద్ధతి కాదు అన్నారు. దేశంలో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాల రాస్తుందని . స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈడి, ఐ టి, సి బి ఐ లను బీజేపీ తమ జేబు సంస్థలుగా వాడుకుంటున్నదని అన్నారు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో చట్ట ఉల్లంఘలు జరుగుతున్న పట్టించుకోకుండా, బిజెపి యేతర రాష్ట్రాలలో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తో పాటు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను కూడా అరెస్టులు కొనసాగుతుందని, మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు అకౌంట్లను సీజ్ చేయడం ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తున్నారని అన్నారు. దేశంలో మోడీ పాలన లోప్రజలకు మంచి పనులు చేసింది ఏమి లేదు కాబట్టి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దిగుతుంది అన్నారు. ఇలాంటి నిరంకుశ విధానాలను తిప్పి కొట్టాలని ఈ లాంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడడం సరైన కాదన్నారు. ఈ బిజెపి నాయకులు ఎన్నికలలో ఓట్లకోసం వస్తే చిత్తు చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు రాబోయే కాలంలో మతోన్మాద బీజేపీ ఓట్లు వేయకుండా చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు చట్టవ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు దేశవ్యాప్త పిలుపుల భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్ జిల్లా కమిటీ తరఫున నిరసనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ చంద్రయ్య సత్యనారాయణ అక్బర్ శ్రీనివాస్ లాయర్, నవీన్ కుమార్ , రాములు శ్రీశైలం శంకర్ రాములు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## భగత్ సింగ్, రాజ్ గురు, సుకదేవ్ ల తల్లాడలో ఘన నివాళి...



ఖమ్మం/తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)
కామ్రేడ్స్ భగత్ సింగ్ రాజ్ గురు సుక్కుదేవుల 93వ వర్ధంతి సందర్భంగా తల్లాడ పట్టణంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలోఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా మాట్లాడుతూ... భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారిని ఎదురిస్తూ మా దేశానికి స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ తెల్లదొరలు మా దేశాన్ని విడిచి వెళ్లాలని తెల్ల దొరలకు వ్యతిరేకంగా నునుగు మీసాల 23 ఏళ్ల ప్రాయంలోనే భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవులు తమ విలువైన ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారని వారన్నారు. నాటి తెల్ల దొరల పాలనకు ట్వవ్యతిరేకంగా భగత్ సింగ్ రాజు గురు సుక్కు దేవుళ్ళు చేసిన వీరోచిత పోరాటాన్ని వారసత్వంగా తీసుకొని నేటి నల్లదొరలు సాగిస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా నేటి యువతరం పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో యువతరం ప్రశ్నించకుండా మత్తులో, ఉంచుతున్నారన్నారు. 2019వ సంవత్సరంలో బిజెపి ప్రభుత్వం తమ ఎన్నికల వాగ్దానంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు గడిచి మరోసారి ఎన్నికలకు సంసిద్ధమవుతున్న బిజెపి యువకులను విస్మరించి వారి ఆలోచనలు మొత్తం మతం

వైపు మళ్ళించి హిందుత్వ ఎజెండాతో మరొకసారి గద్దెనెక్కాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని ఇలాంటి ఆశలెన్నో పెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం యువతరాన్ని గంజాయి మద్యం డ్రగ్స్ మత్తులో ముంచేత్తుతున్నారని వారు ధ్వజమెత్తారు. జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్ని ప్రేమిస్తాం మేము మరణించి ఎర్ర పూల వనంలో పూలై పూస్తాం, ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం నిప్పు రవ్వల మీద నిద్రిస్తామని కామ్రేడ్స్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల బాటలో నేటి యువతరం పయనించాలని అలా పయనించినప్పుడే నేటి యువతరం వారికిచ్చే ఘనమైన నివాళి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు రాఘవరావు, కృష్ణయ్య, నరేష్, ప్రవీణ్, నరసింహారావు, గోపి వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకటకృష్ణ, సైదా, జగన్, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## సెల్ టవర్ నిర్మాణం అపివేయండి

**అని అదనపు కలెక్టర్ కు వినతిపత్రం..**



ఖమ్మం/ వైరా మార్చి 23 (అక్షరంన్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డు బంకు కాలనీ లో జన నివాసాల మధ్య నిర్మాణం చేపడుతున్న సెల్ టవర్ ను ఆపివేయాలని జననివాసాల మధ్య వద్దని దని నుండి వచ్చే రేడియేషన్ వలన ప్రజలు ఇబ్బందులు పడతారు అని శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్ ను కలిసి ఆ ప్రాంతవాసులు వినతిపత్రం అందించారు. స్పందించిన సత్యప్రసాద్ అక్కడ నిర్మాణం కట్టకుండా ఆపేందుకు చేస్తానని వారితో తెలిపారు. అనంతరం నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు నోటీసులు పంపినారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పాల్వంచ మండలాన్ని సమగ్రాభివృద్ధి చేస్తా

- **తొగ్గూడెం వద్ద ముర్రేడు వాగు పై చెక్ డాం నిర్మించి తీరుతాం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**
- **కూనంనేని సమక్షంలో తొగ్గూడెం మాజీ సర్పంచ్ బాదావత్ శాంతి ఆధ్వర్యంలో 150 కుటుంబాలు సీపీఐ లో చేరిక**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.23/ అక్షరం న్యూస్: పాల్వంచ మండలాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని తొగ్గూడెం, జగన్నాధపురం గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాల్వంచ మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రచించి త్వరితిగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయబోయతున్నట్లు తెలిపారు. తొగ్గూడెం వద్ద ముర్రేడు వాగుపై చెక్ డ్యామ్ నిర్మించి రైతులకు రెండో పంటకు నీరు అందించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని, ఇప్పుడు మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం తొగ్గూడెం మాజీ సర్పంచ్ బాదావత్ శాంతి, 150 కుటుంబాలు సిపిఐ లో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి కూనంనేని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాష, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, దుర్గిరాల సుధాకర్, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, వైఎస్ గిరి, జర్పుల మోహన్, భూక్య సక్రు, రాందాస్, చందూలాల్, ఎస్కే పాషా, రామకృష్ణ, జకరయ్య, బాదావత్ శ్రీను, సత్యనారాయణ, వీరస్వామి, కాంగ్రెస్ నాయకులు కొండా వెంకన్న, నందా నాయక్, బాదర్ల జోషి, గంధం నరసింహారావు, కొండం పుల్లయ్య, రామ్మూర్తి, భూక్య గిరి ప్రసాద్, బాలాజీ, మాజీ సర్పంచ్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి....!

- **సైబర్ నేరాలకు గురైతే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100,లకు కాల్ చేయండి.**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 23 (అక్షరం న్యూస్):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పరిధిలో ఈ వారం రోజుల వ్యవధిలో జరిగిన కొన్ని సైబర్ నేరాలు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేపిస్తాము వారం రోజులలో వ్యవధిలో రెట్టింపు అవుతాయని ట్రేడింగ్ ఆప్ లో ఇన్వెస్ట్మెంట్ అని చెప్పగా 2,77,000-/ రూపాయలను అందులో ఇన్వెస్ట్ చేసి మోసపోతారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ....సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారని, సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఆసరా చేసుకుని అమాయక ప్రజలను అధిక వడ్డీ ఆశా చూపి పెట్టిన పెట్టుబడి కంటే అధిక డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారని, జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఎవరైనా సైబర్ మోసాలకు గురి అయితే వెంటెనే హెల్ప్ లైన్ నంబర్ 1930 ,డయల్ 100 కి కాల్ చేసి తెలియజేయగలరని అన్నారు.
సైబర్ నేరాలకు గురి కాకుండా క్రింది జాగ్రత్తలు పాటించాలి:-
ఓటిపి మోసాలు,ఈ మెయిల్స్ ద్వారా వచ్చే ఉద్యోగ ప్రకటన పట్ల జాగ్రత్తగా ఉండండి. సంస్థల నకిలీ ఈమెయిల్ ఐడి లతో జాగ్రత్తగా ఉండండి. ఆన్లైన్ షాపింగ్ మోసాలతో జాగ్రత్తగా ఉండండి. రుణ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండండి. డెబిట్/ క్రెడిట్ కార్డ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి. లాటరీ మెయిల్స్/ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. మొబైల్స్ ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మీతోనే తప్పు చేయిస్తారు, మీ అకౌంట్ లోని డబ్బులు దోచేస్తారు జాగ్రత్త. పెట్టుబడులు పెడతామంటూ ఫేస్బుక్ ద్వారా ఆకర్షిస్తారు జాగ్రత్త.
ప్రేమ చిత్రాలను సోషల్ మీడియాలో పెడతామంటూ బ్లాక్మెయిల్. అనధికార లింకులను నొక్కితే మీ ఫోన్ హ్యాకర్ కంట్రోల్ కు వెళుతుంది జాగ్రత్త. భీమా కంపెనీల పేరుట మోసాలు. ఈ ఫైలింగ్ %డ% ఇన్కమ్ టాక్స్ రిఫండ్ పేరిట మోసాలు. విదేశాల నుంచి మాట్లాడుతున్నట్లు సృష్టించి వాట్సప్ వేదికగా సైబర్ మోసాలు. లక్కీ డ్రాలో ఎంపికైనట్లు ఎర వేసి మోసాలు.

## నూతన గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా మార్చి 23 (అక్షరంన్యూస్)
తెలంగాణ రాష్ట్ర గవర్నర్గా అదనపు బాధ్యతల్లో నియమితులైన సీపీ రాధాకృష్ణన్ ని శనివారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శు భాకాంక్షలు తెలిపిన వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

## మున్నూరుకాపు సంఘం శాంతినగరం గ్రామ కమిటీలు ఎన్నిక..



ఖమ్మం/ తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)
కారేపల్లి మండలంలోని శాంతి నగరం గ్రామంలో మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీని మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులుగా ఇప్ప సత్యం, కార్యదర్శిగా పొట్లకాయ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చెన్నం శెట్టి భూషయ్య, గౌరవ సలహాదారులుగా శ్రీనివాసరావు ఎన్నుకున్నారు. వీరితోపాటు సభ్యులుగా హనుమకొండ సర్వయ్య, పులి వెంకన్న, ఇస్సా మల్లయ్య, కేతిమల్ల రమేష్, పొట్లకాయ సూర్యనారాయణ, ఎస్సా వెంకటేశ్వర్లు, కేతమాల ఉపేందర్, ఇస్సా వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. మండల నాయకత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితునికి విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ ఆర్థిక సాయం



జనగామ జిల్లా /రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 23 :
మండలంలోని కిలాశాపురంలో షార్ట్ సర్క్యూట్ తో పేదరికానికి చెందిన బండి శంకర్ పెంకుటింట్లోని ఇంటి సామాగ్రి దగ్ధం కావడంతో నిరాశ్రులయ్యారు. స్థానిక విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ పి వేణుగోపాల్ రావు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు, ఈ సందర్భంగా లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు గ్రామస్తులు అభినందించారు, కార్యక్రమంలోమాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, విద్యుత్ సిబ్బంది వెంకటయ్య, ఉపేందర్, నరసయ్య, కొంర య్య తదితరులు పాల్గొన్నారు

## మల్లారం పంచాయతీలో పోషణ పక్షం కార్యక్రమం...



ఖమ్మం/తల్లాడ మార్చి 23( అక్షరంన్యూస్)
తల్లాడ మండలంలోని ఐసిడిఎస్ అన్నారుగూడెం సెక్టర్ పరిధిలోని మల్లవరం గ్రామపంచాయతీలో పోషణాపక్షం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చిలో 15 రోజులు పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, చిన్న పిల్లల ఆహారం, పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం సీమంతాలు, అన్న ప్రశ్నలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ మహబూబ్ అలీ, సూపర్వైజర్ హబీబున్నేశా భేగం, అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## బొమ్మకల్ లో పోలీస్ కవత్తు.



కరీంనగర్/సైదాపూర్,మార్చి23(అక్షరం న్యూస్):
మండలంలోని బొమ్మకల్ గ్రామంలో హుజురాబాద్ రూరల్ సిఐ వెంకట్,సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యంల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పోలీస్ లతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్,ఎస్ఐ ఆరోగ్యంలు మాట్లాడుతూ ..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అందరు సహకరించాలని అన్నారు. ఇక్కడ పోలీసులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి...

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**



ఖమ్మం/ తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)

పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలాజినగర్ యూపీహెచ్ కాలనీలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఖానాపురం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా నగరపాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, డిఇ ధరణి, రామకృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల పట్ల కేంద్రం మొండి వైఖరి విడనాడాలి

- మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ స్వేచ్ఛ కోసం చేసిన త్యాగం నేటికీ ఆదర్శం : ఇమంది ఉదయ్ కుమార్
- టియుడబ్ల్యూజే (ఐజేయు) భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో ఆర్డీఓ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేత



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.23/ అక్షరం న్యూస్బీ మీడియా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నానాటికి నిర్వీర్యం చేస్తున్నదని, జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు అనుబంధం) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. షహీద్ భగత్ సింగ్, శివరాం రాజగురు, సుఖదేవ్ థాపర్ లు అమరత్వం పొందిన సందర్భంగా వారి వర్ధంతి ని పురస్కరించుకొని చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన, నిరసన కార్యక్రమాలలో భాగంగా డిమాండ్స్ డే పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి ఆర్డీఓ డి.మధుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కేంద్రం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు, పేద ప్రజల పట్ల అనేక కథనాలు రాసి సమస్యలను పరిష్కరించడంలో సాయం అందిస్తున్న జర్నలిస్టులు నిత్యం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారని వాపోయారు. బ్రిటీష్ పాలన నుండి దాస్య శృంఖలాలను తెంచి దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించాలనే తపన, కసితో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి, బ్రిటీష్ అధికారులను ఎదిరించి పార్లమెంటులోనే బాంబులు వేసి, ప్రాణాలను బలిపెట్టి అసువులు బాసి అమరత్వం పొందిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవు లు స్వేచ్ఛ కోసం చేసిన త్యాగం నేటికీ ఏనాటికి మరువరానిదని కొనియాడారు. స్వాతంత్రం పొంది స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నా ఇంకా జర్నలిస్టులు సంక్షేమం, హక్కుల విషయంలో కేంద్రంతో కొట్లాడాల్సి రావడం మీడియా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్ తో పాటు నేషనల్ కౌన్సిల్ మెంబర్ దుద్దుకూరు రామారావు, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ రావు, జిల్లా నాయకులు జునమాల రమేష్, రాజేష్ , బాపట్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులు ప్రతి ఒక్కరికి పరిహారం అందేలా కృషి చేస్తా..

**-మంత్రి పొన్నం ప్రభాకర్...**



హుస్నాబాద్/సిద్దిపేట,మార్చి 23(అక్షరం న్యూస్)

గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులు ప్రతి ఒక్కరికి పరిహారం అందేలా కృషి చేస్తా అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సార్వత్రిక ఎన్నికల నియమావళి ముగిసిన తర్వాత గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ భూనిర్వాసితులైన వివాహిత మహిళలు, యువతులు హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వారితో కాసేపు మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యల పట్ల తనతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి అవగాహన ఉందని, నిర్వాసితులకు రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వివాహిత యువతులకు అందాల్సిన నష్టపరిహారం విషయమై ఎన్నికల నియమావళి ముగిశాక తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులు ప్రతి ఒక్కరికి పరిహారం అందేలా కృషి చేస్తానన్నారు. అవసరమైతే భూనిర్వాసితులతో కలిసి తాను కూడా పోరాటం చేస్తానన్నారు.

# పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 23/ అక్షరం న్యూస్ :/

పదవ తరగతి పరీక్షల నిర్వహణ ను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మల హృదయ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం త్రాగునీరు కనీస మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండలు దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధన మేరకు పరీక్షలు నిర్వహణచేయాలన్నారు. పరీక్ష పత్రాలు జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్డుతో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని విద్యార్థులతో పాటు సిబ్బందిని ప్రిసింగ్ చేపట్టి తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన కోరారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర సూపరింటెంట్ బి శ్రీదేవి ఖమ్మం అర్బన్ తాహసీల్దార్ స్వామి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల నడ్డి విరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

- ఒక్కో పేపర్ కు వెయ్యి రూపాయలు వసూలు..
- ఎన్నికలలో ఇచ్చిన హామీలు నీటిమూటలేనా...



మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 23/అక్షరం న్యూస్:-రాష్ట్రంలోని నిరుద్యోగుల నడ్డి విరుస్తూ టెట్ ఫీజును ప్రభుత్వం భారీగా పెంచిందని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఉత్తి మాటలే అని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి మంద ప్రవీణ్ అన్నారు.శనివారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో పేపర్ కు ఫీజును వెయ్యిగా,రెండు పేపర్లు రాయాలంటే రెండువేలు చెల్లించాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు.గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల నుంచి ఫీజులు వసూలు చేయకుండానే పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిందని తెలిపారు.కానీ ఇప్పుడు భారీగా ఫీజులు పెంచి నిరుద్యోగుల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.టెట్ ప్రారంభమైనప్పటి నుంచి ఈ స్థాయిలో ఫీజులు వసూలు చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు.ఆ తర్వాత రూ.300 కు పెరిగిందని,గతేడాది ప్రభుత్వం నిర్వహించిన టెట్ కు రూ.400 ఫీజులు వసూలు చేసిందని కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా రెండున్నర రెట్లు పెంచడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగుల కష్టాలు తీరుతాయని నమ్మబలికి ఇప్పుడు దేశంలోనే అత్యధికంగా ఒక్కో పేపరుకు 1000 రూపాయలు వసూలు చేయడం దారుణమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతన లేదని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ ఫీజును తగ్గించకపోతే నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని,తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ ఫీజును తగ్గించాలని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు...

## పార్లమెంట్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ సత్తా చాటుదాం...గులాబీ జెండా ఎగిరెద్దాం...

**రామగుండం మాజీ శాసనసభ్యులు బీ.ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 23/అక్షరం న్యూస్:

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ సత్తా చాటుదామని ... గులాబీ జెండా ఎగిరెద్దామని రామగుండం మాజీ శాసనసభ్యులు బీ.ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. శనివారం గోదావరిఖని పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్లో పార్లమెంటు ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త శ్రమిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని అన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుండి నిలిచిన గడ్డం వంశీకృష్ణ కు ఇంకా ఓనామాలే రావని,బీజేపీ నుండి నిలిచిన అభ్యర్థి ఎన్నికలప్పుడు వచ్చిపోయే వలసవాదని, కొప్పుల ఈశ్వర్ ఒక్కడే ఈ ప్రాంత బిడ్డగా ఈప్రాంత ప్రజల కష్టాలు తెలిసినవాడని,ఎమ్మెల్యేగా,మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు.పెద్దపల్లి ఎంపీ గా కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యకర్తలందరు పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు.

## ఎమ్మెల్యే పాయంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.....

**-తోగ్గూడెం కాంగ్రేస్ కార్యకర్తలు..**



భద్రాద్రికొత్తగూడెం, పినపాక,మార్చి 23(అక్షరంన్యూస్):

వాస్తవాలు తెలుసుకోకుండా,కావాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని బదనం చేయాలని చూస్తే, అది సొంత కాంగ్రెస్ పార్టీ కుటుంబం లో ఉండి ఎవరైనా సరే, ఏ స్థాయి వ్యక్తులైన ఊరుకునేది లేదు తోగ్గూడెం గ్రామానికి చెందిన పాయం అభిమానులు అన్నారు.ఏమైన అంతర్గత సమస్యలు ఉంటే మనం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి పరిస్కారించుకుందం....మన ఎమ్మెల్యే ఒకరిని తక్కువ,ఒకరిని ఎక్కువ చూసే మనస్తత్వం కాదు అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను సమాన భావంతో దగ్గరకు తీసుకునే తత్వం అని అన్నారు .కావున ఇక నుండి ఎవరైన సరే ఎమ్మెల్యే పై కావాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన , సోషల్ మీడియాలో అనుచిత పోస్ట్ గానీ పెడితే దానికి తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదు అని గ్రామ పంచాయతీ కాంగ్రెస్ కార్యకర్తలు అన్నారు .

## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు..

ఖమ్మం/తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సుపెరిండెంట్ డాక్టర్ అనిల్, డిప్యూటీ సూపింటెండెంట్ డాక్టర్ కిరణ్, సుపరిండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్, డాక్టర్ అమర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయరామ్, డిప్యూటీ డి. మ్. హెచ్. ఒ డాక్టర్ సైదులు హాజరయ్యారు. క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. 2 వారాలకు మించి దగ్గు ఉన్న , రాత్రి పూట చమటలు పట్టిన, ఆకలి మందగించటం వంటివి క్షయ వ్యాధి లక్షణాలనీ సూచించారు. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం వద్ద ఉచితంగా తేమాడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. టిబి నిర్ధారణ అనంతరం మీకు ఉచితంగా మందులు ఆశ కార్యకర్త ద్వారా నేరుగా మీ ఇంటికి పంపించటం జరుగుతుంది అని చెప్పారు. చికిత్స విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా పోషకాహార నిమిత్తం ప్రతి నెల రు.500 క్షయ రోగి యొక్క బ్యాంక్ అకౌంట్స్ లోకి జమ చెయ్యడం జరుగుతుంది అని చెప్పారు. 2025 కల్ల నిర్మూలించాలని దీనికి ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిన్నెర నర్సింగ్ విద్యార్థులు, పులిపాటి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్తోమత కల్గిన ప్రతి ఒక్క ముస్లిమ్ తమ సంపాదనలో 2.5 శాతం జకాత్ చెల్లించాలి

**జకాత్ పేద వాడి హక్కు రాష్ట్రా మైనారిటీ నాయకులు : నయీమ్ ఖురేషి...**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మార్చి.23/ అక్షరం న్యూస్‌బీ ఇస్లాంలో ఐదు మూలస్తంబాలలో నాల్గవది జాకాత్ అని, జకాత్ పేద వాడి హక్కు అని రాష్ట్రా మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి అన్నారు. జకాత్ అనగా శుద్ధి తన ముస్లిం లు తమ ఆదాయాన్ని శుద్ధి చేస్కోవడం అని అర్ధమని, స్తోమత కలిగిన ప్రతి ముస్లిం తన ఆదాయంలో కొంత భాగాన్ని అవసరమున్నవారికి పంచి లేదా సహాయం చేసి తన సంపాదనను దార్మికం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ముస్లిమ్ తన సంవత్సరిక ఆదాయంలో 2.5 శాతం అల్లాహ్ మార్గంలో అవసరం ఉన్న వారికీ లేదా పేదవారికి దానం చేయాలని కోరారు. ఈ జకత్ ను రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం తన దెగ్గర ఉన్న ధనం, లేదా బంగారం, వెండిని లెక్కగట్టి అందులో నుంచి 2.5 శాతం జకాత్ చెల్లించడం విధిగా నిర్ణయించడం జరిగిందని వివరించారు. హదీస్ ప్రకారం ధనికులు జాకాత్ చెలిస్తే పేదలు ఆకలితో అలమటించరని, "నిసాబ్" ప్రకారం ఏడున్నరతులల బంగారం విలువ లేద యాభై రొండున్నర తులాల వెండి విలువ పోను మిగిలిన ముత్తం పై 2.5శాతం జకాత్ ను చెల్లించాలని పేర్కొన్నారు. కావున స్తోమత కల్గిన ప్రతి ఒక్క ముస్లిమ్ సోదరులు తమతమ జకాత్ ను వీధిగా చెల్లించాలి నయీమ్ ఖురేషి కోరారు.

## చట్టం దృష్టిలో ప్రతీ ఒక్కరు సమానమే...

**కేసముద్రం ఘటనపై జిల్లా ఎస్పీ నిర్ణయం అభినందనీయం..**



మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 23/అక్షరం న్యూస్:-సమాజంలో చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, కేసముద్రం ఖాఖీల ఘటనలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాధ్ కేకన్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఇలాంటి కఠినమైన నిర్ణయాలు అమలుచేయడం వల్ల పోలీస్ శాఖ పై సామాన్య ప్రజలకు భరోసా కల్పించే పరిణామం అని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు.శనివారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడారు..భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో ప్రతీ ఒక్కరూ గౌరవప్రదమైన జీవనం గడపడానికి మరియు భావవ్యక్తీకరణ హక్కులను కల్పించిందని వాటిని కాలరాసే హక్కు ఎంతటివారికయినా లేదని అన్నారు.అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల పోలీస్ స్టేషన్ల లో విధులు నిర్వహిస్తున్న అధికార యంత్రాంగాన్ని కూడా ప్రక్షాళన చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.గతంలో జిల్లాలో అన్యాయం జరిగిన సామాన్య ప్రజల పక్షాన విచారణ లు చేయకుండా రాజకీయనాయకులకు వత్తాసు పలుకుతూ ధన దాహంతో అమాయక ప్రజలపై అన్యాయంగా కేసులు పెట్టి జైలుపాలు చేసిన సంఘటనలు ఎక్కువగానే ఉన్నాయని ఇలాంటి ఘటనలపై జిల్లా ఎస్పీ దృష్టిసారించాలని కోరారు. అవినీతి పోలీసులపై చట్టానికి లోబడి చర్యలు తీసుకున్న జిల్లా పోలీసు అధికారులకు,పాత్రికేయులకు జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం తరపున ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు...

## మోడీ మతతత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా యువతరం పోరాడాలి




**భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని ఎన్టీపీసీ వీధుల్లో కాగడాల ప్రదర్శన.**

జ్యోతి నగర్ మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 93వ వర్ధంతి సందర్భంగా శనివారం రాత్రి గోదావరిఖని ఎన్టీపీసీ వీధుల్లో కాగడాల ప్రదర్శన జరిగింది. ఐఎఫ్టియు కార్యాలయాల నుంచి ఎన్ టి పి సి మేడిపల్లి సెంటర్ గోదావరిఖని చౌరస్తా వరకు రాగడల ర్యాలీ జరిగింది. సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అనుబంద ప్రగతిశీల యువజన సంఘంఎల్నాయకులు పాల్గొన్నారు పార్టీ జిల్లా నాయకులు కే ధర్మేందర్ ఈ నరేష్ చిలుక శంకర్ పార్టీ ఎన్టిపిసి టౌన్ సెక్రటరీ బి బుచ్చన్న, మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ రాజగురు సుకుదేవులు దేశం కోసం అనేక పోరాటాలు చేస్తూ చివరికి చిరునవ్వుతో వురి కంబానికి ఎక్కిన యువ విప్లవ కిశోరాలు నేటి యువతకు వారు ఆదర్శం కావాలి యువతరం భగత్ సింగ్ కోసం చదువుకోవాలి ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్న మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ దేశంలో ఉన్న యువకుల పై ఉంది అని వారు అన్నారు మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు ప్రభుత్వ రంగాలను పూర్తిగా అంబానీ ఆదాని అని గుజరాత్ చేతులకు ప్రభుత్వ రంగాన్ని అమ్ముతున్నాడు రైల్వే ని కూడా వారి చేతిలో పెడుతున్నాడు పైకి మాత్రం దేశభక్తిని గొప్పగా చెప్పుతూ అనేక ఆర్థిక సమస్యలతో ఉన్న ప్రజలను పట్టించుకోకుండా గుళ్ళ గోపురాలు జాతర్లు యాత్రలు అంటూ ప్రజా సొమ్మును వృధా చేస్తున్నాడు రైతులకు సంబంధించి నల్ల చట్టాలను తీసుకొచ్చి నేటికీ వాటిని అమలు చేసే దిశగానే ఉన్నారు విద్యారంగాన్ని పూర్తిగా అమ్మకాలతో నింపి వేసే విధంగా నూతన విద్యా విధానం తీసుకొస్తున్నాడు ఈ దేశాన్ని కాపాడుకోవాలంటే యువతరం భగత్ సింగ్ లాగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు అదే భగత్ సింగ్ కు అర్పించే నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్, ఎన్టిపిసి టౌన్ సెక్రటరీ బి. బుచ్చన్న టౌన్ నాయకులు నాయకులు ,కె. మహేందర్, డి. నర్సయ్య, డి. రవిందర్,దండు రమేష్, గుండు రాజయ్య, .సతీష్, రాజేష్,మధు,సాదీక్,యం రమేష్, ఇ శ్రీనివాస్.యం బాలాజీ ఇ. శంకర్, కుమార్, ఎం దుర్గయ్య పి చంద్రయ్య బతుకుల రాజన్న బానే సంతోష్ వెంకటేష్ ఈ చంద్రయ్య గంధం శ్రీనివాస్ ప్రేమ్ కుమార్ మహేందర్ పి శ్రీకాంత్ ఏ శ్రీనివాస్ కే రాంబాబు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెక్టార్ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం ..



ఖమ్మం/వైరా మార్చి 23 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ కేంద్రంలో మే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికలపై సెక్టార్ అధికారులతో అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మే నెలలో జరిగే పార్లమెంటు ఎన్నికలకు సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సమర్థవంతంగా పరిశీలించి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బిల్డింగులకు రంగులు వేయించాలని కోరారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు రూట్ మ్యాప్ లను కూడా పరిశీలించాలని కోరారు. సెక్టార్ అధికారులు ఎన్నికలకు సంసిద్ధం కావాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఐదు మండలాల సెక్టార్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల పంటలు ఎండిపోకుండా నీరు అందించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...!



**వేములవాడ, ధర్మపురి నియోజకవర్గాలకు సాగునీరు అందించి, రైతులు పండించిన పంటలు ఎండిపోకుండా చూడండి**

సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్ లు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్. సానుకూలంగా స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కు ఫోన్ చేసిన సీఎం రేవంత్.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చు - 23 (అక్షరం న్యూస్):

అనంతరం మంత్రి ఉత్తమ్ ను కలిసి స్థానిక పరిస్థితులను వివరించిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,అడ్లూరి లక్ష్మణ్ రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు వెంటనే సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లిన రైతన్నలకు ప్రభుత్వం తరపున చేయూతనందించాలని సూచించారు.

వెంటనే స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్టు జలాలు వేములవాడ, ధర్మపురి రెండు నియోజకవర్గాలకు తక్షణమే అందేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్(సీ.ఈ)ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు..సమస్య ఉందని తెలపగానే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు నియోజకవర్గ రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

### అధికారులు, సిబ్బందికి ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమం..



ఖమ్మం/ తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)

లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన విధి విధానాల గురించి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగివుండాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందికి ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులందరూ నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అధికారి వారి శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల నియమావళిని తెలియజేయాలని, ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సి-విజిల్ యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా చేసిన ఫిర్యాదులు గోప్యంగా ఉంచబడతాయని, ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సంఘటనలు జరిగిన ఫోటోలు, వీడియోలతో సహా సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేయవచ్చని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, మాస్టర్ ట్రైనీ కొండపల్లి శ్రీరామ్, అసిస్టెంట్ మాస్టర్ ట్రైనీ మదన్ గోపాల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందించిన కుర్నవల్లి నాయకులు..

ఖమ్మం/తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)



తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, బొడ్రాయిలా పున ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుమ్మూరు దయాకర్ రెడ్డికి ఆలయ కమిటీ నిర్వాహకులు, కుర్నవల్లి గ్రామ నాయకులు శనివారం ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు తమరు కూడా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలూరి బాబు, ఐలూరు రాజశేఖర్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలోని రామవరం ఎం.సి.హెచ్ , భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చి.23/ అక్షరం న్యూస్‌బీభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామవరం ఎం.సి.హెచ్ మరియు భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ (చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనైజేషన్) డా. సుధీర్ . ఈసందర్శనలో భాగంగా మాత శిశు ఆరోగ్య కేంద్రం రామవరం, భద్రాచలం ఏరియా హాస్పటల్ సందర్శించి ఆసుపత్రుల్లో చిన్నారులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డా. బాలాజీ నాయక్, రాష్ట్ర బృందం సభ్యులు పీటర్సన్ స్టాటిస్టికల్ ఆఫీసర్, రవి నాయుడు న్యూట్రిషన్ కన్సల్టెంట్, బద్రి బయో మెడికల్ ఇంజనీర్ ,మధు డేటా మేనేజర్, నాగభూషణం సి. హెచ్.ఓ, ఎం. సి. హెచ్ ఆసుపత్రి డా. చైతన్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఏరియా ఆసుపత్రి వైద్యులు డా. రాజశేఖర్, డా. సుమన్, డా. విజయ్ రావు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి,పరీక్ష సరళని పరిశీలించిన..జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం /తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్)



పదో తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్ధులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ బి. శ్రీదేవి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్మిక అన్నలంతా అదరించండి....

- **ఎంపి గా గెలిపించండి..**
- **మాజీమంత్రి పెద్దపల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్.**

గోదావరిఖని





ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 23/అక్షరం న్యూస్:

కార్మికుల కష్టాలు తెలిసినవడను... మీ అందరికి నేను ఒకడిని రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో తనను ఆదరించాలని ఎంపిగా గెలిపించాలని బీ.ఆర్.ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మికులను కోరారు.

శనివారం 11 ఏ ఇంక్లైన్లో కార్మికులను కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సింగరేణి కార్మికునిగా పని చేశానని సింగరేణి కార్మికులు అంటే తనకు ఎంతో అభిమానం అని మీలో ఒకనిగా తనును ఆదరించి ఎంపీగా అవకాశం ఇవ్వాలన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం కార్మికుల శ్రేయస్సు కోసం అర్నిశలు పాటుపడతానని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్మికుల బాధలు కష్టాలు నష్టాలను స్వయంగా చూశానని తనకు సింగరేణి కార్మికుల శ్రమ దోపిడీ ఏ విధంగా ఉంటుందో తెలుసు అని ఒక కార్మికునిగా మీలో ఒకనిగా మీ తమ్ముని వలె అన్న వలె కొడుకు వలే భావించి తనకు అవకాశం కల్పిస్తే సింగరేణి కార్మికుల హక్కుల సాధనె లక్ష్యంగా పనిచేస్తానని ఢిల్లీ లెవెల్ లో సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ దిశగా వెళ్లకుండా కాపాడుకుంటానని కార్మికులకు హామీ ఇచ్చారు.సింగరేణి కార్మికులు కొంతమంది అవకాశవాదులు వచ్చి ఏదో చెప్తారని వారిని నమ్మి మోసపోవద్దని ఒక ఇంటి బిడ్డగా తమకు అవకాశం కల్పించాలని కొప్పుల ఈశ్వర్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల కోసం తాను ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో సమస్యలు పరిష్కారం చేశానన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం సింగరేణి కార్మికులను బార్డర్లో సైనికులు లాగా గుర్తించి సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు పనిచేశారని చందర్ గుర్తు చేశారు కొప్పుల ఈశ్వర్ కి అవకాశం కల్పించి ఎంపీగా గెలిపించుకోవాల్సిన అవసరం సింగరేణి కార్మికులపై ఉందని కోరుకంటి చందర్ కార్మికులను కోరారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అజ్మీరా సీతారామ్‌నాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/మార్చి 23 అక్షరం న్యూస్:** నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఇటుకాలపల్లి గ్రామ మాజీ వార్డు మెంబర్ తాళ్ళపెల్లి రాము ఆధ్వర్యంలో గర్వందుల రవి ,బర్లసాయిలు,సొనబోయిన చెరలు, సోనబోయిన ప్రేమ్, కుమార్ లకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటి కన్వీనర్ డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి మారుమూల ప్రాంతాలకు వెళ్ళాలంటే మళ్లీ నరేంద్ర మోడీనే ప్రధాన మంత్రి కావాలన్నారు..ఈ రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడీ గెలుపుకై ప్రతి ఒక్క యువకుడు సైనికుల్లగా పని చెయ్యలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కేశబోయిన నరేష్,నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్,నర్సంపేట పట్టణ బీజేవైఎం అధ్యక్షులు అచ్చ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల నుండి అక్రమంగా డబ్బులు వసూళ్లు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మార్చి 23 అక్షరం న్యూస్:** మండలంలోని కిష్టంపేట గ్రామం ను అనుకొని మానేరు నది ప్రవహిస్తున్నది. మానేరుకు అవతలి వైపు ఉన్నటువంటి భూపాలపల్లి జిల్లాకు సంబంధించిన గ్రామాలైన ఎంచపల్లి బోర్నపల్లి వెలిశాల పంగిడిపల్లె చిట్యాల టేకుమట్ల పలు గ్రామాలకు వెళ్లడానికి నిత్యం వందలాది మంది మానేరు నుండి కాలినడకన ప్రయాణం చేస్తూ ఉంటారు దీనిని ఆసరాగా చేసుకున్న కొంతమంది ఎవరి అనుమతులు తీసుకోకుండా మానేరులో తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేసి వాహన దారుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ మధ్యలో ఒక టోల్ గేట్లు ఏర్పాటు చేసుకొని వారికి నచ్చిన విధంగా నామకరణం చేసుకొని సుమారుగా ద్విచక్ర వాహనానికి ట్రాలీ కి లోడుతో వెళ్లే వాహనాలకు ఒక విధంగా ఖాళీ వాహనాలకు ఒక విధంగా వాహన చోదకులకు నడ్డి విరిచే విధంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్న సంబంధిత అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో మాత్రం అధిక మొత్తంలో వస్తువులు అవుతున్నాయని వాదన వినిపిస్తున్న అటువైపు తొంగి చూచే నాధుడే కరువైందని పలువురు అనుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చేసుకొని అక్రమ టోల్ ప్లాజాను నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వాహనదారులకు మేలు చేకూర్చిన వారు అవుతారని పలువురు ఆశిస్తున్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించి, ఆర్థిక సహాయం అందించిన రాణా ప్రతాప్ రెడ్డి ..



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ మార్చి 23 అక్షరం న్యూస్:** మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన కంగలి రమేష్,దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ,చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి , 3,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ డాగోగుల రాణా ప్రతాప్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు,పాపన్న,చేన్నారావుపేట మండల నాయకులు దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం నాయకులు విఘ్నేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యవసాయ రంగంపై అవగాహన



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),మార్చి 23, అక్షరం న్యూస్:** విద్యార్థులకు చదువుతో పాటు వ్యవసాయ రంగంపై కూడా అవగాహన అవసరమని వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ అన్నారు. స్థానిక వివేకానంద పాఠశాలలోని విద్యార్థులకు ప్రతి నెల ఒక వినూత్న కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులకు పంటల గురించి రైతు ఔన్నత్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రవీందర్ మాట్లాడుతూ పంటలు ఎలా పండుతున్నాయో,,వాటిని రైతులు ఏ విధంగా పండిస్తున్నారో, అనే విషయాల పై క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనలో ఉత్తమ సేవలకు గుర్తింపు

- చికిత్స పర్యవేక్షకులు తిరుపతికి పురస్కారం



**పెద్దపల్లి టౌన్ మార్చి 23 అక్షరం న్యూస్:** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి టిబి యూనిట్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి అందిస్తున్న ఉత్తమ సవలకు గాను పురస్కారం లభించింది ప్రతి ఏటా మార్చి 24న జరుపుకునే క్షయ వ్యాధి నిర్మూలన 2024 వేడుకలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దపల్లి టిబి యూనిట్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి వ్యాధి నిర్మూలనలో భాగంగా అందిస్తున్న విశేష సేవలను గుర్తించి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.సుధాకర్‌ల చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్నారు. తిరుపతి సేవలను అభినందిస్తూ ప్రశంసలు అందించారు. ఈకార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత



**పెద్దపల్లి రూరల్, మార్చి 23 అక్షరం న్యూస్:** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయంలోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో కుట్టు-మిషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. -టైలరింగ్ శిక్షణ పొంది ఉపాధి పొందే మహిళలను స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ కుట్టడానికి గుర్తించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెద్ద మొత్తంలో క్లాత్ కట్టింగ్ మిషన్లతో క్లాత్ కట్టింగ్ చేయడంపై రిసోర్స్ పర్సన్ అంజలి శిక్షణ ఇచ్చారు. అలాగే మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య మహిళలకు ఆర్థిక ద్రవయోల్బణంపై అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలపై పొదుపు నిర్వహణ బడ్జెట్‌పై వివరించారు. ప్రతి ఒక్క మహిళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్ప్ లైన్ నంబర్స్, సఖి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు, అంగన్వాడీ, సీనియర్ సిటిజన్స్ డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ, సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు. డీఆర్డిఓ రవీందర్, ఏడిఆర్డి ఓ రవికుమార్‌లు శిక్షణను పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం కళ్యాణి, జిల్లా సమైక్య అధ్యక్షులు సరస్వతీ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ, మహిళలు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో కుట్టు-మిషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. -టైలరింగ్ శిక్షణ పొంది ఉపాధి పొందే మహిళలను స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ కుట్టడానికి గుర్తించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెద్ద మొత్తంలో క్లాత్ కట్టింగ్ మిషన్లతో క్లాత్ కట్టింగ్ చేయడంపై రిసోర్స్ పర్సన్ అంజలి శిక్షణ ఇచ్చారు. అలాగే మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య మహిళలకు ఆర్థిక ద్రవయోల్బణంపై అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలపై పొదుపు నిర్వహణ బడ్జెట్‌పై వివరించారు. ప్రతి ఒక్క మహిళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్ప్ లైన్ నంబర్స్, సఖి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు, అంగన్వాడీ, సీనియర్ సిటిజన్స్ డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ, సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు. డీఆర్డిఓ రవీందర్, ఏడిఆర్డి ఓ రవికుమార్‌లు శిక్షణను పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం కళ్యాణి, జిల్లా సమైక్య అధ్యక్షులు సరస్వతీ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ, మహిళలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు




**వరంగల్ జిల్లా/ఖానాపూరం మండలం/ మార్చి 23 అక్షరం న్యూస్:** మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రైతు సంఘం అశోక్ నగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ,దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు. జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం. స్వాతంత్ర్యం కోసం పార్లమెంటు పై పొగబాంబు లతో దాడి చేసి బ్రిటీష్ వాడిని భయపెట్టాడన్నారు.తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పౌరసత్వ చట్ట%శీ% సిఏఏ అమలు చేస్తూ ప్రజలను మతాలవారీగా విడదీసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని,ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. భగత్ సింగ్ ఉరిశిక్ష సమయంలో నూ భయపడలేదని నేను పోతే నాలాంటి భగత్ సింగ్ లు వేలాది మంది పుడతారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వాడి దాస్య సృంఖలాల్లో నుంచి కాపాడుకుంటారని చెప్పారన్నారు.ఈ దేశంలో కుల ,మత ,పేద ,ధనిక తారతమ్యాలు లేకుండా బ్రతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తి ని ముందుకు తీసుకెళ్తూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.బీజేపీ,మోడీ నిజమైన దేశభక్తులైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించారు అన్ని,భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత పోరాడాలనీ ఆయన పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, వృత్తి సంఘాల నాయకులు ముంజాల సాయిలు,రైతు సంఘం నాయకులు పిండి రాములు, చింత కింది తిరుపతి, ముంజాల రమేష్, పిండి ఉమేష్,పిన్నింటి శ్రీకర్,గదారి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్‌కు భారత రత్న అవార్డు ప్రకటించాలి

- మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకుందాం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు : ముత్యాల విశ్వనాథం
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజు గురు 93వ వర్ధంతి




**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /మార్చి.23 /అక్షరం న్యూస్:** బ్రిటీష్ పరాయి పాలకుల భరతమాత విముక్తి కోసం నూనూగు మీసాలతో ఉరికొయ్యని ముద్దాడిన షహీద్ భగత్ సింగ్ కు భారత రత్న అవార్డును ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజు గురు లు 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ దేశానికి స్వాతంత్ర్యం కోసం ఈ దేశ ప్రజలను, యువతను ఏకం చేసి స్వాతంత్ర సంగ్రామంనీ ముందికు తీసుకొని వెళ్లటంలో కీలకపాత్ర పోషించిన భగత్ సింగ్ కు భారత రత్న అవార్డు ప్రకటించకుండా పాలకులు ఆయన పోరాటపటమను అవమానిస్తున్నారని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యం ముసుగులో నియంతృత్వ దేశంగా మారిందని, పదిశాతం మంది ధనికులు తొంబై శాతం మంది దరిద్రులూ ఈ దేశంలో ఉన్నా కూడా ఆర్థిక స్థితిగతుల్లో ప్రపంచానికే మార్గ దర్శకం మన దేశం ఉన్నట్లు పాలకులు ప్రపంచానికి చూపటం దౌర్భాగ్యం అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి ప్రాణాలను సైతం అర్పించిన వీర కిశోరాలు షహీద్ భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురు స్ఫూర్తిగా ఈ దేశ లౌకిక వ్యవస్థను కాపాడుకోవడం కోసం, మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అమరుల ఆశయాలు ముందుకు తీసుకు వెళుతూ వారు కలలు కన్న దేశాన్ని నిర్మించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, దుర్గిరాల సుధాకర్, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, వర్క అజిత్, మన్నెం వెంకన్న, వైఎస్ గిరి, ఎస్కే పాషా, రామకృష్ణ, జకరయ్య, సత్యనారాయణ, వీరస్వామ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షా ప్రజాతంత్ర పార్టీలపై కేంద్ర ప్రభుత్వ దాడులు వెంటనే ఆపాలి

- సీపీఎం




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 23/అక్షరం న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న వామపక్ష ప్రజాతంత్ర పార్టీలపై సిబిఐ సిఐడి దర్యాప్తు సంస్థల దాడులను నిరసిస్తూ సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని పార్టీ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై యాకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంను ప్రశ్నించే ఇండియా కూటమిలో ఉన్న వామపక్ష ప్రజాతంత్ర పార్టీలపైన ఆర్థిక నేరాలను మోపుతూ వారిపై సీబీఐ సిఐడి దర్యాప్తు సంస్థలతో దాడి చేయిస్తూ వారి బ్యాంకులను సీజ్ చేయిస్తున్నారు. మరోవైపు రాముని పేరుతో పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్ల గెలుపు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు.దీంతోపాటు దేశంలో ప్రతిపక్షం ఉండకుండా ఎన్నికల్లో జెమిలీ విధానాన్ని తీసుకురావాలని తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే వామపక్ష ప్రజాతంత్ర పార్టీల పైన కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో దాడులు చేపిస్తూ పార్లమెంటులో వారు స్వేచ్ఛగా అడుగు పెట్టొద్దని ఉద్దేశంతో అనేక రకాలుగా దేశంలో వివిధ రకాల పేరుతో దాడులు చేస్తుందని వారు గుర్తు చేశారు.కాబట్టి దీనికి నిరసన గా దేశవ్యాప్తంగా కూడా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని దర్యాప్తు సంస్థల్ని స్వేచ్ఛగా పారదర్శకంగా పనిచేసే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు మహేశ్వరి,కుమార స్వామి, నాయకులు రమణ,సాగర్,క్రాంతి, భాగ్య, శంకర్, అనూష, హమీద, అంజలి,దీప తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- పాత్రికేయుల సమావేశంలో బలరాం నాయక్
- భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 23 /అక్షరం న్యూస్ :** భద్రాచలం అభివృద్ధి ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ పార్లమెంటు సభ్యులు కోరిక బలరాం నాయక్ అభిప్రాయపడ్డారు.

భద్రాచల పర్యటనలో భాగంగా శనివారం ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన పోరిక బలరాం నాయక్ కి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని మూలమూర్తుల ముందు ప్రత్యేక పూజలు నిర్వహించిన బలరాం నాయక్ కి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య నివాసగృహం వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బలరాం నాయక్ మాట్లాడుతూ 10 సంవత్సరాల పాటు బిఆర్ఎస్ పాలనలో భద్రాచలం వివక్షత గురైందని ఆరోపించారు. 2009లో తాను పార్లమెంటు సభ్యులుగా గెలిచి కేంద్ర మంత్రి హోదాలో భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయించాలని గుర్తు చేశారు. ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత భద్రాచలం నియోజకవర్గం విమర్శించారు. సోనియా గాంధీ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నిబంధనవలి ముగిసిన వెంటనే రామాలయ అభివృద్ధికి రేవంత్ రెడ్డి సర్కార్ నిధులు కేటాయిస్తుందని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాసరావు భోగాల శ్రీనివాస్ రెడ్డి సరేలే నరేష్ కిషన్ నాయక్ నరేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి గణితం పరీక్షకు 7,716 మంది హాజరు

**- డిఈఓ డి.మాధవి**

**పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -23 అక్షరం న్యూస్:** 10వ తరగతి గణితం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శనివారం నిర్వహించిన పదవ తరగతి గణితం పరీక్షలో 7,728 విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 పరీక్షా కేంద్రాలు, డి.ఈ.ఓ. 5 పరీక్షా కేంద్రాలు, అసిస్టెంట్ కమీషనర్ పరీక్షలు విభాగం 3 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో హెూళీ సంబరాలు



**పెద్దపల్లి టౌన్ మార్చి 23 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శుక్రవారం ముందస్తు హెూళీ వేడుకను నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఒకరిపై ఒకరు సహజ రంగులను చల్లుకుంటూ ఆనందంతో కేరింతలు కొట్టారు ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ హెూళీ సందర్భంగా మనం పూసుకునే రంగులు జీవిత ప్రయాణంలో మనకు ఎదురయ్యే వివిధ దశలను, అనుభవాలను తెలిపే ప్రతీకలు అన్నారు హెూళీ పర్వదినం ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటిరోజు పాల్గుణ పౌర్ణమి రోజు హెూళీ పండుగను జరుపుకుంటారు. హెూళీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి. ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. ఈ వేసవి కాలంలో ప్రబలే జ్వరం, జలుబు వంటి సమస్యలు కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వల్ల వాటి వ్యాప్తి తగ్గుతుందనేది శాస్త్రీయ వాదన అన్నారు. అనంతరం పిల్లలు అందరూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంతో ఒకరికి ఒకరు హెూళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ నవీన్ స్రవంతి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## నాలాలో చెత్త వేస్తే జరిమానా..

**- రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 24/అక్షరం న్యూస్:** నాలా లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 23 వ డివిజన్ మేడిపల్లి సెంటర్ ప్రాంతంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాలా లో చెత్త వేస్తే నీటి ప్రవాహం నిలిచిపోవడంతో పాటు దుర్వాసన వ్యాపిస్తుందని అన్నారు.అలాగే రోడ్లు,బహిరంగ ప్రదేశాల్లోనూ చెత్త వేయకుండా ఇంటి ముందుకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు. ఇంటివద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అందించాలని కోరారు. నగరం పరిశుభ్రంగా ఉంటే స్వచ్ఛ సర్వేక్షన్ లో రామగుండకు ఉత్తమ ర్యాంకు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాం సుందర్,సూపర్ వైజర్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,కమ్యూనిటి ఆర్గనైజర్ స్వరూప,ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేట్ జనరల్ మేనేజర్ (సర్వే) నూతనంగా బాధ్యత చేపట్టిన జైనులుద్దీన్‌కు ఘన సన్మానం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 23/అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ లో కొత్తగూడెం కార్పోరేట్ లో జనరల్ మేనేజర్(సర్వే) గా నూతన పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా అర్జి.1 ఏరియాకు వచ్చిన జియం సర్వే జైనుల్భోద్దిన్ ని అర్జి-1 జియం కార్యాలయంలో శనివారం వారిని ఆర్.జి 1 ఏరియా జీ.ఎం చింతల శ్రీనివాస్ అధ్యక్షతన వివిధ విభాగల అధికారులు వారిని పూలమాలలు,బొకెలుఅందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్ జియం మాట్లాడుతూ అర్జి-1కు వచ్చిన సందర్భముగా ఇక్కడ జరుగుతున్న వివిధ సర్వే చేయు భూములు, ప్రాజెక్ట్ పనుల పురోగతికి తమ సహాయ సహకారాలు తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం రామ్మోహన్,ఎజియం పర్సనల్ లక్ష్మినారాయణ ఏరియా సర్వే అధికారి ప్రభాకర్,అధికారులు, ఆంజనేయ ప్రసాద్,శ్రీనివాస్ రవీందర్, సారంగపాణి, జితేందర్ సింగ్ రవీందర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష రుసుమును తగ్గించాలి

**- ఒక పేపరుకు రూ.1000 వసూలు చేయడం బాధాకరం మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ.యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.23/ అక్షరం న్యూస్:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు దరఖాస్తు చేసుకునేందుకు పెంచిన ఫీజును వెంటనే తగ్గించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఒక పేపరుకు రూ.200, రెండు పేపర్లకు రూ.300 ఫీజులుండగా, దాన్ని ఒక పేపరుకు రూ.1000, రెండు పేపర్ లకు 2 వేలు ఫీజును పెంచటం భాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో పేర్కొన్నదని దానిని దృష్టిలో ఉంచుకొని 'టెట్' పరీక్షల ఫీజును తగ్గించాలని కోరారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

**- ఆడపిల్లను బ్రతకనిద్దాం - చదవనిద్దాం**




**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 23 అక్షరం న్యూస్:** గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని ఆడపిల్లలను బతకనిద్దాం చదవనిద్దామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లా స్త్రీ సాధికారిత కేంద్రం సమన్వయంతో గర్భస్థ పూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం %--% 1994, యం.టి.పి. యాక్ట్ గురించి రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, టి.బి. సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లను బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఆడపిల్ల సృష్టికి మూలం కావున భ్రూణ హత్యలను నివారించుటకు క్షేత్ర స్థాయిలో అన్ని శాఖలతో కలసి పనిచేద్దాం అని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ లేదా పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసినవారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం 3సం.ల వరకు జైలు శిక్ష, రూ.10,000 లు జరిమాన విధించబడును. అలాగే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిదంగా యం.టి.పి. చట్టం క్రింద రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆసుపత్రులే యం.టి.పి. చేయుటకు అర్హులు. వారు అనవసరంగా గర్భస్రావాలు చేసినచో ఈ చట్టం క్రింద శిక్షార్హులని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి, టి.బి., శ్రీమతి సి.హెచ్. స్వప్న, జెండర్ స్పెషలిస్ట్, జిల్లా స్త్రీ సాధికారిత కేంద్రం, పెద్దపల్లి, డి పి హెచ్ ఎన్ ఓ శ్రీమతి దోరకమ్మ, డిప్యూట్ డెమో శ్రీ యస్. వెంకటేశ్వర్లు, టీబీ జిల్లా నోడల్ పర్సన్ శ్రీ ప్రతాపరెడ్డి, సి.హెచ్.ఒ, మధుసూధన్, హెచ్. ఇ., శ్రీ ప్రభాకర్ గారు, డిపిఓ శ్రీ రాజేందర్ గారు, ఎస్ టి ఎస్, ఎస్ టి ఎల్ ఎస్ ఏఎన్ఎం ఎస్హెచ్ఎస్ ఏఎస్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన బీజోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 23 అక్షరం న్యూస్:** మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గత ఐదు రోజులుగా జరుగుతున్న బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన టోర్నమెంట్ మంథని జెఎన్టియు జట్టు వరంగల్కు చెందిన వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలపై నెగ్గి విజేతగా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. అక్షయ్ 24, నాగకృష్ణ 23, వేణుయాదవ్ 19 పరుగులు చేయగా సోము 3, రితిన్, లోకేష్ కుమార్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం వాగ్దేవి 100 పరుగులకే అలౌటయింది. సాయి 30 పరుగులు చేయగా నాగకృష్ణ 3, వేణుయాదవ్ 3, విష్ణురాథోడ్ 2 వికెట్లు తీసి గెలుపులో కీలక భూమిక పోషించారు. మ్యాన్ ఆఫ్ ది ఫైనల్గా వేణుయాదవ్ ఎంపికయ్యాడు. సెమిఫైనల్లో మంథని జట్టు వాగేశ్వరీ కళాశాలపై, వాగ్దేవి జట్టు హుజురాబాద్ కిట్స్ కళాశాలపై నెగ్గి ఫైనల్కు చేరుకున్నాయి. ఫైనల్ లో మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు పరుగులు: సాధించింది. మొదటి సెమీఫైనల్లో వాగేశ్వరి మొదట బ్యాటింగ్ చేసి 61 పరుగులే చేసింది. జగదీశ్ 21, ఉదయ్ పటేల్ 17 పరుగులు చేయగా విష్ణురాథోడ్ 4, వేణుయాదవ్, ఎస్ గణేష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం మంథని జట్టు 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అక్షయుమార్ 24 పరుగులు చేశాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా విష్ణురాథోడ్ ఎంపికయ్యాడు. రెండవ సెమీఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి జట్టు 4 వికెట్లు కోల్పోయి 1.46 పరుగులు చేసింది. సాయి 49, కనకం తరుణ్ 46 పరుగులు చేయగా కెప్టెన్ అజయ్ 2 వికెట్లు తీశారు. అనంతరం కిట్స్ జట్టు కేవలం 76 పరుగులే చేసింది. జెస్సీ రైడర్ 36 పరుగులు చేయగా రితిన్ 3. కనకం తరుణ్, చెరుకు రాహుల్ చెరో రెండు వికెట్లు తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా కనకం తరుణ్ ఎంపికయ్యాడు. ఉత్తమ ప్లేయర్ గా రితిన్ (వాగ్దేవి), ఉత్తమ బ్యాటర్ గా సాయి (వాగ్దేవి), ఉత్తమ బౌలర్ గా విష్ణురాథోడ్ (మంథని జెఎన్టియు) ఎంపికయ్యారు. విజేతలకు ఎస్బీఐ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ముఖ్యఅతిధిగా హాజరై బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ అనుపమ్ ఆదర్శ్ ముఖ్యఅతిధిగా హాజరు కాగా ఇంజనీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా చైర్మెన్, సింగరేణి అడిషనల్ జిఎం కె శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, రీజినల్ బ్యాంకు మేనేజర్ పియూష్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మంచినీటి ట్యాంకులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),మార్చి 23, అక్షరం న్యూస్:** మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ సకాలంలో త్రాగునీరు అందించే దిశగా ఎప్పటికప్పుడు ట్యాంకుల పరిశీలన చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ అన్నారు.శనివారం మున్సిపల్ పరిధిలో ని బాలికల ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల తో పాటు ఆర్ అండ్ బి లోని మంచినీటి ట్యాంకులను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్యాంకులు ఎంత నీటి సామర్థ్యం కలిగి ఉన్నాయని ఒక్కో ట్యాంకు ద్వారా ఎన్ని కాలనీలకు నీరు సరఫరా జరుగుతుందని ట్యాంకు లో ఎంత సామర్థ్యం వరకు నీరు నిల్వ ఉంటుందో తెలుసుకున్నారు. ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరుస్తూ, స్వచ్ఛమైన త్రాగునీరును, అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు, ఎక్కడ లీకేజీలు లేకుండా చర్యలు చేపడుతున్నామని, వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం గట్టెపల్లి మానేరువాగు అశోక్ నగర్ ఓ హెచ్ ఎస్ ఆర్ బావిని సందర్శించి మంచినీటి సరఫరాను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో పి హెచ్ ఓ ఎస్సీవరంగల్ శ్రీనివాస్ రావు ఈ ఈ పిహెచ్ కరీంనగర్ సంపత్ రావు మిషన్ భగీరథ ఏ ఈ సంపత్ మున్సిపల్ ఏ ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సుందర భద్రాద్రిగా తీర్చిదిద్దాలి: ఐటీడీఏ పీవో



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 23/ అక్షరం న్యూస్ :** పట్టణం మరియు వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులలోనే గ్రామపంచాయతీ సిబ్బంది వేసే విధంగా సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే గ్రామ పంచాయతీలోని రికార్డ్స్ అన్ని సక్రమంగా నిర్వహించాలని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రతి క్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం నాడు భద్రాచలంలోని గ్రామపంచాయతీ కార్యాలయము గ్రామపంచాయతీ, ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ,వైకుంఠ దామం, యుబి సెంటర్లోని ఖాళీ స్థలం ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తని సేకరించి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రత్యేకించి కేటాయించిన డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా చూడాలని, గ్రామపంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రెటరీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ,ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని మరియు వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆయన అన్నారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీ స్థలాలు ఎన్ని ఉన్నాయి వాటి జాబితా తయారు చేయాలని, గ్రామపంచాయతీ పరిధిలో నడుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లు సక్రమంగా నడిచే విధంగా చూడాలని, వైకుంఠధామంలో ఫెన్సింగ్ ప్లాట్ఫారం పాడైపోవడం వలన వాటిని మరమ్మత్తులు చేయడానికి దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన అన్నారు. తడి చెత్త ,పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తిచేయాలని, భద్రాచలం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 10 కిలోల గంజాయి సీజ్




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 23/ అక్షరం న్యూస్ :** ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం ఆధ్వర్యంలో భద్రాచలం కూనవరం రోడ్డులో కారులో అక్రమంగా తరలిస్తున్న 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా వల్లెం కుంట గ్రామానికి చెందిన బొమ్మ నితిన్ హైదరాబాదులో ఫుడ్ డెలివరీ బాయ్ గా పనిచేస్తూ గంజాయి కి బానిస అయ్యాడు. డెలివరీ బాయ్ గా తనకు వస్తున్న ఆదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో గంజాయి అక్రమ రవాణా చేసి అధిక డబ్బులు సంపాదించాలి అనుకున్నాడు. ఇందుకు తనలాగే గంజాయి కి బానిస అయినా తన మిత్రులు జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఎనగందుల శశాంక్, వరంగల్ జిల్లా భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన భూక్య సంపత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుండాయిగూడెం మండలం రామానుజవరం గ్రామానికి చెందిన శ్రీ రామ్ షణ్ముఖ శ్రీ మరియు మరొక మైనర్ మిత్రులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు.

**అద్దె కారు..**

ఖమ్మం జిల్లాలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు ఎక్కువ అయ్యాయి. కనుక తమ సొంత వాహనంలో వెళ్లి పట్టుబడితే ఆర్థికంగా పెద్ద మొత్తంలో నష్టం. కనుక అద్దె కారు అయితే తమకేమీ నష్టం లేదు అని నిర్ణయించుకొని హైదరాబాదులోని చైతన్యపురిలో లాంగ్ డ్రైవ్ అనే సంస్థ కు మూడు వేల రూపాయలు చెల్లించి కారును అద్దెకు తీసుకున్నారు.

**సుదీర్ఘ ప్రయాణం - జల్సాలు**

ఈ ఐదుగురు కలిసి నిన్నటి ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరి మధ్యలో గంజాయి మరియు మద్యం తాగుతూ సాయంత్రానికి భద్రాచలం మీదుగా సీలేరు చేరుకున్నారు.

**అర్ధరాత్రి ప్రయాణం..**

రాత్రిపూట సీలేరు లోని గుర్తు తెలియని వ్యక్తులు వద్ద సుమారు 10 కిలోల గంజాయిని కిలో 3 00 రూపాయల చొప్పున కొని అర్ధరాత్రి సమయంలో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఈరోజు తెల్లవారుజామున ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడ్డారు. అధికారులు వారి వద్ద నుండి ఒక కారు, ఐదు సెల్ ఫోన్లు, 9.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. పట్టుబడిన గంజాయి, మొబైల్ ఫోన్లు, కారు విలువ సుమారు ఆరు లక్షలు ఉంటుంది. తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ రమేష్ మరియు సిబ్బంది బాలు, హరీష్, వెంకట్, సుధీర్, విజయ్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు**

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 23 /అక్షరం న్యూస్ :** ఎర్రటి ఎండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించి వారి ప్రాణాలు కాపాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని పరిశీలించారు. ఉపాధి కూలీ మారుతి కౌసల్య సృహ తప్పి పడిపోయిన నేపథ్యంలో ఆమెను పరామర్శించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌసల్య ఘటన ఉదాహరణ మాత్రమేనని కూలీలు పనులు నిర్వహిస్తున్న ప్రతిచోట నిత్యం జరుగుతూనే ఉన్నాయన్నారు. నీడ కొరకు టెంట్లు ఎండ వేడిమి నుంచి ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. మార్చి నెలలోనే 37.38 డిగ్రీల ఎండలో పనిచేసేందుకు కూలీలు ఇబ్బంది పడుతూ ఎండ దెబ్బకు గురవుతున్నారు. అదే ఏప్రిల్ మే నెలలో విపరీతమైన ఎండలు పెరిగే అవకాశం ఉన్నందున పరిస్థితులు మరింత దయనీయంగా మారే అవకాశం ఉండడంతో తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కూలీలకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనం కూలీగా రావడం లేదు కనుక ప్రభుత్వం షెడ్యూల్ రేటును 250 రూపాయలు క్యూబిక్ మీటర్ కి ఇవ్వాలన్నారు. అదేవిధంగా వేసవి



అలా వెన్నులు పునరుద్ధరించి మంచినీళ్ల పనిముట్ల కొరకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా డిసెంబర్ నెల నుండి నేటి వరకు కూలీలకు పేమెంట్లు ఇవ్వడం లేదని తక్షణమే కేంద్ర ప్రభుత్వం వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బట్టు బాబు నాయకులు అంగడాల శీను మారుతి ఉప్పలయ్య మాదాల తిరపయ్య మారుతి వెంకటరమణ సత్తి ఉప్పలయ్య సారిక శీను మాదాల రవి పేరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి





**- శాంతియుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేల భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్.**
**- వేములవాడ పట్టణంలో జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్.**
**- పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్.**
**- జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 23 (అక్షరం న్యూస్):** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే వేములవాడ పట్టణ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ పోలీసు కవాతు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ,పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు కేంద్ర బలగాలు మరియు జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ లు పట్టణ పరిధిలో అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగవైకల్యులకు ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ..

**- ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ చేసిన రామగుండం లయన్స్ క్లబ్.**
**- 30 మందికి ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ చేసిన మాజీ గవర్నర్ లయన్ ప్రమోద్ కుమార్ రెడ్డి**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 23/అక్షరం న్యూస్:** రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో 30 మందికి ఉచిత కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. అధ్యక్షులు తానిపర్తి విజయలక్ష్మి, సెక్రటరీ బంక కళావతి, ట్రెజరర్ మనిషా అగర్వాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి హాజరై కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ,పేదవారికి సేవ చేయడంలో రామగుండం లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుందని, గడ్డం కళావతి కాక వెంకటస్వామి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం ఇప్పటివరకు సుమారు 22 లక్షల రూపాయలతో వందలాది మందికి ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ



చేశామని తెలిపారు. అలాగే ఉచిత కంటి ఆపరేషన్ల తో పాటు నిరుపేదలకు ఉచిత అన్నదానం, పలు సామాజిక సేవలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, బంక రామస్వామి, డాక్టర్ వెంకటేశ్వర్లు, తానిపర్తి గోపాలరావు, మనోజ్ కుమార్ అగర్వాల్, డి లక్ష్మారెడ్డి, పోకల ఆంజనేయులు, వి ఎల్లప్ప, భేనిగోపాల్ త్రివేది తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు

**- 290 పోలింగ్ కేంద్రాలు**
**-2,39,108 మంది ఓటర్లు**
**- మే 13 న పార్లమెంట్ ఎన్నికలు**
**-మంథని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ హనుమ నాయక్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 23 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మంథని నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు ప్రారంభమైందని మంథని ఆర్డీఓ, పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వి. హనుమ నాయక్ తెలిపారు. మంథని నియోజకవర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నూతనంగా పారుపల్లి దగ్గరలోని శాత్రజు పల్లిలో, పాలకుర్తి ప్రాంతం లోని భీమ్లా నాయక్ తండాలో నూతన పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశాం. 37 మంది సెక్టర్ ఆఫీసర్లుగా నియమించాం. 30 మందితో ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు ఏర్పాటు చేశాం. కాటారం, మహా ముత్తారం, మల్హర్ మండలాలలో ఒకటి, రామగిరి, కమాన్ పూర్, మంథని, ముత్తరాం మండలలో ఒకటి, కాళేశ్వరం, పలిమెల ప్రాంతాలలో ఒక్క టీమ్ పని చేస్తుంది. ఏగ్లాస్పూర్, కొయ్యూరు, కాళేశ్వరం వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసాం. 30 మంది సిబ్బంది నిరంతరం పని చేస్తారు. ఈవీఎం మానిటరింగ్, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అయా మండలాల తహసీల్దార్ లు , మోడల్ కోడ్ కండక్ట్ ఎంపీడీఓ లు పర్యవేక్షిస్తారు. వీడియో, అకౌంట్ టీమ్ లు పర్యటిస్తున్నాయి. సెంటినరీ కాలనీ జే.ఎన్.టి.యూ కళాశాలలో ఈవిఎమ్ లు భద్రపరుస్తాం. కౌంటింగ్ ఇక్కడే జరుగుతుంది. మే 13 న ఎన్నికలు జరుగుతాయి, జూన్ 4 న కౌంటింగ్ జరుగుతుంది. జూన్ 6 వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలు అవుతుంది. ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఎన్నికల నిబంధనల లో భాగంగా రూ. 50 వేలు మించి తీసుకోపోరాదు. అంతకు మించి డబ్బులు దొరికితే సీజ్ చేసి ఐ.టి శాఖ కు అప్పగిస్తాం. 85 సంవత్సరాలు వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్ద ఓటు వేయడానికి దరఖస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఏప్రిల్ -1 వ తేది లోగ దరఖాస్తు అందించాలని కోరారు. మంథని నియోజకవర్గంలో 10 మండలాలలో 1,17,271 మంది పురుషులు,1,21,820 మంది మహిళలు,17 మంది థర్డ్ జెండర్ ఓట్లు కలుపుకుని మొత్తం 2,39,108 ఓట్లు ఉన్నాయని ఆయన తెలిపారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్‌సింగ్‌కి ఇచ్చే నిజమైన నివాళి

**- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సభ**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 23 /అక్షరం న్యూస్ :** దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లకు నేటి యువత ఇచ్చే నిజమైన నివాళి అని డివైఎఫ్ఐ మాజీ భద్రాచలం ఉమ్మడి డివిజన్ అధ్యక్షులు బండారు శరత్ బాబు అన్నారు. శనివారం నాడు డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి బండారు శరత్ బాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ రాజు గురు సుకుదేవులు సామ్రాజ్యవాద మతోన్మాదులకు వ్యతిరేకంగా తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. అతి చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల స్ఫూర్తితో దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక బలహీన వర్గాల పైన దాడులు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో యువత స్ఫూర్తితో ఆలోచించి మతోన్మాద బిజెపి పార్టీని ఓడించేందుకు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు ఉపాధ్యక్షులు వాకధాన్ని మురళీకృష్ణ



పట్టణ నాయకులు అజయ్ కుమార్ శ్రీను రాజేష్ వంశీకృష్ణ పృథ్వీ గౌతమ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ధరిత్రి దినోత్సవం..

**- రాత్రి 8:30 నుండి 9:30 వరకు గంట వరకు విద్యుత్తును ఆపేయండి**
**- పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం**
**- జిఎం చింతల శ్రీనివాస్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 23/అక్షరం న్యూస్:** ధరిత్రి దినోత్సవం పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం అని ఆర్ జి వన్ జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. మొదట ఐక్యరాజ్యసమితి 1969, మార్చిలో 23.03.1969 ప్రారంభించింది. ఈ ధరిత్రీ దినోత్సవం. తన చుట్టూ ఉన్న వాతావరణం కలుషితమవడం గమనించి అందరికీ ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన కలిగించేందుకు ఒక నిర్ణయం తీసుకున్నారు మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియచెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. 1970 లో మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగింది. ఆరోజు ఆ దేశం లోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచవ్యాపితమైంది. ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్ డే నెట్‌వర్క్ ఏర్పడింది అన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఏరియ. 1, సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని కాలనీలు వివిధ ఆఫీసు కార్యాలయములు ఈరోజు 23.03.2024 రాత్రి 8.30 గంటల నుండి 9.30 వరకు ఒక గంట విద్యుత్తును నిలిపివేసి ఈ ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కర్తవ్యంగా అందరు సహకరించాలని అర్జి.1 జియం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కొత్తగూడ లో కేంద్ర బలగాలతో పోలీస్ మార్చ్ ఫస్ట్

**- గంగారం కొత్త గూడ పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**









**మహబూబాబాద్ జిల్లా గంగారం మార్చి 23(అక్షరం న్యూస్):** పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి మావోయిస్టుల గోడ పత్రికలను విడుదల చేసిన ఎస్పీ కేంద్ర ఎన్నికల సంఘం భారత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ దృష్ట్యా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కొత్తగూడ మండల కేంద్రంలో పోలీసులు శనివారం కవాతు నిర్వహించారు. ఈ కవాతులో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పాల్గొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని ఓటర్లు అందరూ స్వేచ్ఛగా తమ విలువైన ఓటు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల పోలింగ్ రోజున పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ, సీఐలు, ఎస్సై లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. డి ఎస్ పి ఎన్ తిరుపతిరావు, సిఐలు ఎస్ఐలు కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి సభ



**జ్యోతి నగర్ మార్చి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారత విప్లవ కెరటం భగత్ సింగ్ 93 వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఎన్టీపీసీ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం 23 ఏండ్ల వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన మహావీరుడు అని అన్నారు ,నా దేహం కన్న నాదేశం గొప్పది తన ఆశయాలను యువత ముందుకు తీసుకుని వెళ్లాలని ఉరికంబం ఎక్కేముందు వారి నాన్నకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. బ్రిటిష్ వారిపై దాడి చేయడం తప్పుగా నేను భావించడం లేదని, అది దేశ భక్తి అని భావిస్తూ న్నట్లు తెలిపారు. ఎందరో త్యాగధనుల పోరాటాలతో సిద్ధించిన స్వాతంత్రం ప లాలు సామాన్యులకు చేరడం లేదని కష్టజీవులు ఆర్జించిన దేశ సంపద నేటి పాలకులు పెట్టుబడి దారులకు దారాదత్తం చేస్తున్నారని భగత్ స్ఫూర్తి తో ఈ దేశ సంపదను కాపాడుకోవాలని, నేటి యువత భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి ఇచ్చే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ముత్తునూరి సంపత్, నీర్ల భాగ్య, నరసింహ చారి, పుష్ప, సంధ్య, మహాలక్ష్మి, రవి, లింగయ్య,వాని తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి

**- మంత్రి పొంగులేటి**
**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఐఎన్టీయూసీ నేతలు**




**భద్రాద్రి జిల్లా /మంచుపల్లి/ మార్చి.23/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కొత్తగూడెం ,మణుగూరు, ఇల్లందు ఏరియా ల వైస్ ప్రెసిడెంట్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ యూనియన్ ను బలోపేతం చేయాలని, ఉద్యోగులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, ఐఎన్టియుసి, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలి

**- మైనార్టీ కాంగ్రెస్ నాయకులు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 23 అక్షరం న్యూస్:** పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు గుండారం గ్రామానికి చెందిన సులేమాన్ ఖాన్ ( నవాబ్) సుల్తానాబాద్ కు చెందిన మొబిన్ లు కోరారు. ఈ మేరకు గుండారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధినాయకత్వం టికెట్ ఖరారు చేయడం శుభ పరిణామమని ఈ ఎన్నికల్లో శుభ పరిణామం అని ఈ ఎన్నికల్లో ఎంపీగా వంశీకృష్ణ 2 లక్షల పైచిలుకు మెజార్టీ ఓట్లతో గెలుపొందడం ఖాయమని అన్నారు. అలాగే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం యువనేత వంశీకృష్ణతో అభివృద్ధి చెందడం ఖాయమని అన్నారు. అలాగే వంశీకృష్ణకు టికెట్ ఖరారు చేసిన సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్ధిల్లా శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాల్లో విజయకేతనం ఎగురవేయడం ఖాయమని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

**- ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 23 అక్షరం న్యూస్:** సింగరేణిలో పనిచేస్తున్న 240 నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు బోనస్ సీఎం పి ఎఫ్ అమలు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న సింగరేణి సంస్థను డిమాండ్ చేశారు. శనివారం రామగుండం ఆర్జీ3లో నర్సరీ కార్మికుల సమావేశంలో ఆకుల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న నర్సరీ కార్మికులకు ఇతర విభాగాల్లో మాదిరిగా కనీస వేతనాలు, బోనస్, పిఎఫ్, వైద్యం, తదితర చట్టబద్ధ హక్కులు కల్పించకుండా శ్రమదోపిడి యాజమాన్యం చేస్తుందనీ నర్సరీ కార్మికులకు బయట అడ్డమీది కార్మికులకు ఇచ్చిన వేతనాలు కూడా వీరికి అమలు కావడంలేదని అతి తక్కువగా 350 నుండి 420 రూపాయలు వరకు మాత్రమే చెల్లించబడుతున్నాయనీ వీరు కూడా మిగతా కార్మికుల వలె ఎనిమిది గంటల పని చేస్తారని కానీ సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అయి ఉండి ఒకే కంపెనీలో రకరకాల వేతనాలతో కనీస చట్టబద్ధ హక్కులను అమలు చేయకుండా నర్సరీ కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. గతంలో ఎన్నో పోరాటాల రూపంలో సమ్మెల రూపంలో చర్చలు చేసినప్పటికీ ఈ కార్మికుల యొక్క బ్రతుకులు మారటలేదనీ కాబట్టి వీరి వేతనాల పెరుగుదలకై హక్కుల సాధనకై సింగరేణి కాంగ్రెస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సింగరేణి వ్యాప్తంగా దశల వారి ఉద్యమం చేపట్టాలని నిర్ణయం లో భాగంగా నర్సరీ కార్మికులతో మీటింగు నిర్వహించడం జరిగిందన్నారు. కార్మికులు ఐక్యంగా ఉద్యమానికి సిద్ధం కావాలని సింగరేణి యాజమాన్యం చట్టాలను ఉల్లంఘిస్తుందని ఇప్పటికైనా మార్పు చెంది నర్సరీ కార్మికులకు తగు న్యాయం చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి లక్ష్మి రాజమ్మ పద్మ ,లక్ష్మి ,స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## 27న కుర్నవల్లిలో ఆంజనేయ స్వామి, బొడ్రాళ్ళ ప్రతిష్టా మహొత్సవాలు.. మహా అన్నదానం



**ఖమ్మం/తల్లాడ మార్చి 23 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీశ్రీశ్రీ వేంకటచలపతి స్వామి వారి దేవాలయంలోఆంజనేయస్వామి ప్రతిష్ట, శ్రీ అభయాంజనేయ స్వామి, విగ్నేశ్వర స్వామివార్ల నాభిశిలలు (బొడ్రాళ్ల) ప్రతిష్ట మహొత్సవాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ బొడ్రాళ్ల ప్రతిష్ట మహొత్సవంలో భాగంగా 25వ తేదీ నుండి ఆలయంలో పూజారుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 27న ఉదయం 9 గంటల 45 నిమిషాలకు వేలాదిమంది భక్తుల నడుమ బొడ్రాళ్ల ప్రతిష్ట మహొత్సవం వైభవంగా జరుగుతోందని అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం, తీర్థ ప్రసాదములు సేకరణ ఉంటుందని అన్నారు. ఈ ప్రతిష్ట మహొత్సవంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## షహిద్ భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జరపాలి

**- భగత్ సింగ్ చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: ఫహీమ్ దాదా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.23/ అక్షరం న్యూస్ :** షహిద్ భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జరపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా కోరారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతిని పాలాభిషేకంతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ ముష్కరులపై తిరుగులేని విప్లవాన్ని సృష్టించి 23 ఏళ్లకే తన ప్రాణాల్ని నవ్వుతూ ఉరితాడుకు ముద్దుపెట్టిన భారత ముద్దుబిడ్డ భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని ,భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని, నిరుద్యోగ యువత కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన వారికి సరైన గౌరవాన్ని దక్కించాలని, ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు, భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ భౌతికంగా దూరమైన వారి ఆశయాలు భారత దేశ యువత రూపంలో బతికే ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు శివ,రణధీర్, వెంకట్, గిరి ప్రసాద్, బానోత్ శ్రీను పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## రాముల వారిని దర్శించుకున్న మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 23/ అక్షరం న్యూస్ :**మహబూబాబాద్ పార్లమెంట్ భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ .అనంతరం మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యలతో విరజిల్లాలని కోరారు..వారి వెంట మాజీ గ్రంధాలయ ఛైర్మన్ బొగల శ్రీనివాస్ రెడ్డి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్,నాయకులు అంగోత్ బలరాం నాయక్,కిషన్ నాయక్,నరేష్,రాము తదితరులు ఉన్నారు.

# పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం మార్పులపై... ఎన్టిపిసికి విజ్ఞప్తి చేయాలి

**- రేవా తీర్మానం**



**జ్యోతి నగర్ మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం (రేవా) అధ్యక్షులు ఆకుల రాంకిషన్ ఆధ్వర్యంలో శనివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ఆకుల రాంకిషన్, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సత్తు ముత్యాలు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల సురేందర్, ఉపాధ్యక్షులు దేవ లాలయ్య, అంబటి సత్యనారాయణ, దుర్గం నర్సయ్య, ఈ. వెంకటేశ్వర్లు, హెచ్ వీ గోపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి చెప్యాల శ్రీపతి రావు, కే వీ అశోక్ కుమార్, ఈ సుదర్శన్ రావు, రాజయ్య హాజరైనారు. విశ్రాంత ఉద్యోగులు సంపుటీకరించిన కవితా సంకలనం 'జ్యోతి కిరణాలు' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రేవా కార్యవర్గ సభ్యులందరిని అధ్యక్షులు రామ కిషన్ అభినందించారు. వారికీ పదివేల రూపాయలు ఆర్థిక సహాకారం అందజేశారు. సమావేశంలో పలు అంశములపై చర్చ జరిగి ఈ క్రింద పొందుపరచిన అంశములపై తీర్మానం చేయడం జరిగింది. ప్రస్తుతమున్న విశ్రాంత ఉద్యోగుల 'పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం' లో పలు మార్పులు కోరుతూ, కొత్త రివైజుడ్ వేతనం ప్రకారం ఇవ్వాలని కార్పొరేట్ యాజమాన్యం వారికి వినతి పత్రమును పంపించవలెనని నిర్ణయించనైనది.. ప్రస్తుతమున్న మినిమం పెన్షన్ ను రూపాయలు 1000.00 నుండి 7500.00 లకు మరియు డి ఎ చెల్లింపులు చేయాలని 'నేషనల్ ఆజిటేషన్ కమిటీ' గత సంవత్సర కాలం పైగా చేపడుతున్న, మరియు చేపట్ట బోయే అన్ని కార్యక్రమాలకు ఎన్ టి పి స రేవా ఆధ్వర్యంలో మద్దతునిస్తూ కార్యక్రమాలు నిర్వహించుటకు తీర్మానం చేయనైనది. అలాగే కనీస మద్దతు ధర కొరకు దేశ వ్యాప్తంగా రైతు సంఘాలు చేస్తున్న అన్ని కార్యక్రమాలకు మద్దతు తెలుపుతూ సత్వరమే కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని తీర్మానించ నైనది.

ఎంప్లాయ్ ప్రావిడెంట్డెంట్ ఫండ్ ద్వారా ఈపీఎస్ 95 పెన్షన్లు సత్వరమే చెల్లింపులు జరిగేలా ఎన్ టి పి సి రామగుండం యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని మరియు రామగుండము ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారికి వినతి పత్రమును అందించవలెనని తీర్మానించనైనది. . రామగుండము ఎన్ టి పి సి లో పనిచేసిన వడ్డేపల్లి రాంచందర్ కేంద్ర ప్రభుత్వంవారిచే జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుగా నియమితులైన సందర్భంగా వారిని మరియు ఫుల్ టైం ఎన్ బి సి మెంబర్ గా నియమితులైనందున బాబర్ సలీమ్ పాషా ని అలాగే కొలిపాక సుజాత, కార్పొరేటర్ 20 సంవత్సరకాలం పై గా సేవలు అందిస్తున్న వలన సన్మానించవలెనని తీర్మానించారు.

# బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖదేవ్

**- భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి**

**- మోడీని గద్దె దించేందుకు యువత కార్యోన్ముఖులు కావాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**

**- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అమరుల వర్ధంతి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.23/ అక్షరం న్యూస్:** పరాయిపాలన నుంచి దేశాన్ని విముక్తిచేయడంకోసం తమ ప్రాణాలను తునప్రాయంగా అర్పించిన సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాల స్ఫూర్తితో యువకులు, విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్ చూపిన మార్గంలో యువకులు ముందుకుసాగుతూ పాలకులదోపిడి విధానాలపై బలమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో దేశపాలకులు యువత భవితవ్యాన్ని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. లక్షలాది మంది ఉన్నత చదువులు చదివి రోడ్ల వెంట తిరుగుతున్నప్పటికి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. అనునిత్యం ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న యువతరం పెడ దోరణులవైపు పయనించకుండా నూతన సమాజంకోసం పోరాడాలని కోరారు. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్నారని, దేశ సంపదను తెగనమ్ముకుంటున్నారని అన్నారు. ఈ పరిస్థితిలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపిని గద్దెదింపేందుకు యువకులు, విద్యార్థులు కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, కె.రత్నకుమారి, ఉల్లోజు వెంకట్, షహీన్, విజయలక్ష్మి, సోమయ్య, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటమితో కుంగిపోకుండా గెలుపుదిశగా పయనిద్దాం..

**- మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంటు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 23/అక్షరం న్యూస్:** ఓటమితో కుంగిపోకుండా గెలుపుదిశగా పయనిద్దామని,పార్లమెంట్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ సత్తా చాటుదామని బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని లక్ష్మి ఫంక్షన్ హాల్లో శనివారం బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ప్రజల తిరస్కరణకు గురై ఓడిపోలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మాయలో పడేసి గెలిచిందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని, రైతులకు ఎన్నోరకాల ప్రయోజనాలను చేకూర్చిందని అయినా ప్రజలు మరేదో కొత్తదనం కోరుకుని బిఆర్ఎస్ పార్టీని ఓడించారని, మూడు నెలల తర్వాత కొత్తదనం బూటకమని తెలుసుకొని బిఆర్ఎస్ ఓడించి నందుకు ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కార్యకర్తలంతా శ్రమిస్తే పెద్దపల్లి పార్లమెంటు పై గులాబీ జెండా ఎగువేయవచ్చన్నారు.

# షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ రక్షణకై పోరాడుదాం

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నేతల పిలుపు**




**జ్యోతి నగర్ మార్చి 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గోదావరిఖని, ఎన్ టి పి సి పెద్దంపేట్, అంతర్గాం, ఎగ్లాస్పూర్ గ్రామాలలో షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 93వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఐ ఎఫ్ టి యు నాయకులు తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న హాజరై మాట్లాడుతూలి నూనుగు మీసాల వయసులో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వదేశీ స్ఫూర్తితో పోరాడి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల స్ఫూర్తితో యువకులంతా మోడీ ఫాసిస్ట్ పాలనను వ్యతిరేకిస్తూ ప్రతి ఒక్కరు భగత్ సింగ్ లు కావాలని పిలుపునిచ్చారు. మోడీ అధికార పీఠాన్ని కూల్చేందుకు దేశ యువకులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతూ దేశంలో అంతరాలు సృష్టిస్తున్న మోడీ పాలన వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటానికి కదిలి రావాలని పిలుపునిచ్చారు. సాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో మోడీ అనుసరిస్తున్న రైతాంగ విధానాలను నిరసిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో పోరాటం చేస్తున్న రైతాంగానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోసం ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు ఆడెపు శంకర్ మార్త మాటేటి పోషం, కలువల రాయమల్లు, పులిపాక రాజేందర్, ఎర్రల సారయ్య , నీలం మదనమ్మ, సిహెచ్ ప్రమీల, గుండ్ల పోశం, గొట్టే లక్ష్మీనారాయణ అంజయ్య సతీష్ జాడి దేవరాజు నైట్ తదితరులు పాల్గొన్నారు.

# సన్ సిటీలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్






**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 23/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్ సిటీలో కలినారీ ఆధ్వర్యంలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలినారీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన వంటకాలు వివరించారు. హెూటల్ మేనేజ్మెంట్లో 2023 - 2024 కు చెందిన విద్యార్థులు వారి కోర్స్ పూర్తి చేసుకొని విదేశాలోకి వెళ్తున్నారు. ఇంట్లో జరిగే ఏదైనా కార్యక్రమంనికి ఫుడ్ చెప్పు పంపడం జరుగుతుందన్నారు. కుకింగ్ హెూటల్ మేనేజ్మెంట చేయాలి అనుకున్నవారు కలినరీ గ్రూప్ ను సంప్రదించాలి అన్నారు. హెూటల్ మేనేజ్మెంట్ చేయదలచిన వారు పదోతరగతి, డిగ్రీ, పీజీ చేసినవారు కూడా చేరొచ్చని తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల నోరూరించే వంటకాలను అక్కడ ఉన్నవారిని మంత్రముక్తులను చేసాయి. విద్యార్థులు తయారు చేసిన ఫుడ్ ను ఆస్వాదించి వారిని అభినందించారు. విద్యార్థులు నృత్యాలు, పాటలు పడి అక్కడున్నవారిని అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి కుటుంబకులు తదితరులు పాల్గొన్నారు.